సంపుటి:18 సంచిక: 12
రంగారెడ్డి
ఆగష్టు 2020

MAHILA SADHIKARATHA

mas

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

పేజీలు : 36
వెల : రూ. 10/-

## కె టి ఆర్ కు సి ఎస్ రెడ్డి ఆత్మీయ అభినందన !



తెలంగాణా ఐ టి , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె టి ఆర్ కు ఆత్మీయ అభినందన తెలుపుతున్న ఏపిమాస్ సి ఇ ఓ , ఎండి శ్రీ సి ఎస్ రెడ్డి, నాబార్డ్ తెలంగాణా సి జి ఎం శ్రీ వై కె రావు. చిత్రంలో ఇంకా రైతుబంధు సమితి ఛైర్మన్ శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డి, టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ కొండూరి రవీందర్ రావు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ ను చూడవచ్చు




## ఏపిమాస్ వార్షికోత్సవ సంరంభం !

### ఏపిమాస్ శిల్పులు, శిల్పాలు !




శ్రీ ఎన్ వినాయక రెడ్డి, డైరెక్టర్ ఐ సి బి



శ్రీమతి ఏ. సుజాత



శ్రీమతి కృష్ణరాధ



శ్రీమతి బేబీ దేవి



శ్రీమతి జయమ్మ

Brot für die Welt బ్రెడ్ ఫర్ ది వరల్డ్ సౌజన్యంతో



జి ఎం ఎం అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి కి నాబార్డ్ అవార్డ్ .... మార్పు ప్రాజెక్ట్ ముగింపు సమావేశ దృశ్యాలు



ఎం- టమాట వార్షిక సర్వసభ్య సమావేశ దృశ్యాలు



వి కోట ఎఫ్ పి ఓ వార్షిక సర్వసభ్య సమావేశ దృశ్యాలు



ఎనేబుల్ భాగస్వామ్య వెబినార్ దృశ్యాలు



విత్తనాల నాణ్యతా పరిశీలక బృందం సమీక్షా దృశ్యాలు

# మహిళా సాధికారత

సంపుటి 18 సంచిక 12



సంపాదకీయం

## మార్పు !

సమాజాభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టించడమో, అందలాలు ఎక్కడమో కాదు. లాభ నష్టాలు, జమాఖర్చులు, అంతస్తులు అంతకంటె కాదు. ఈ గణాంకాలు, పెచ్చరిల్లే వాణిజ్య ధోరణులు సమాజంలో అసమానతలను మరింత ఎక్కువచేస్తాయి. సమాజం అంటే నిర్జీవ పదార్థం కాదు. అది నిత్య చైతన్యం తొణికసలాడే సజీవ ప్రవంతి. ఆ జీవ చైతన్యం నిత్యనూతనంగా కొనసాగాలంటే సమాజంలో అవగాహన స్థాయి పెరగాలి. విద్యకంటె కూడా విజ్ఞానం, వివేకం, అవగాహన సామాజిక ఔన్నత్యానికి అసలైన గీటురాళ్ళు ! భారతీయ సమాజం ఒకప్పుడు విజ్ఞాన వివేకాలకు పేరెన్నికగన్నది. కాలక్రమేణా మనిషి స్వార్థపరత్వం, అవకాశవాదం ఎన్నో దురాచారాలను, మిథ్యా వాదాలను, అభూత కల్పనలను ప్రచారంలోకి తెచ్చి , వాటికి సంస్కృతీ సంప్రదాయాలనే ముసుగువేసి మనిషిని తన ఆలోచనలకు తననే బానిసగా మార్చింది. ఈ దురాగతాలకు మహిళలే ఎక్కువగా బలికావడం ఒక దారుణ విషాదం. వారి మంచిని గురించి, వారి సమస్యల గురించి కనీసం ఆలోచించే ప్రయత్నంకూడా చేయలేని నిస్సహాయ స్థితిలో, పైపెచ్చు అవి అత్యంత సహజమేనన్న భావజాలంలో తరాల తరబడి వారు మగ్గిపోతుండడం కాదనలేని వాస్తవం. ఈ నేపథ్యంలో 20 వ శతాబ్దం ప్రపంచానికి , మహిళాలోకానికి యిచ్చిన అత్యద్భుతమైన కానుక 'మహిళా స్వయం సహాయ ఉద్యమం'. ఈ ఉద్యమం మహిళల ఆర్థిక స్వయంశక్తిని ప్రోత్సహించింది , సాధికారత సాధనకు మార్గం సుగమంచేసింది. అయితే, ముందే అనుకున్నట్టు ఆర్థికమే సర్వస్వం కాదు. అంతకంటె వారిలో అవగాహన పెరగాలి. సామాజిక అసమానతలను గుర్తించే, కనీసం తమ పరిధిలోనైనా వీలున్నంతగా ఆ అసమానతలను తొలగించే ప్రయత్నం జరగాలి. ముఖ్యంగా లైంగికపరమైన అసమానతలను రూపుమాపగలగాలి. కాని, తమ తిండిని గురించి, తమ ఆరోగ్యాన్ని గురించి, తమ చాకిరీ గురించి కూడా పట్టించుకోని మహిళల నుంచి ఇంతటి మార్పును ఆశించడం అత్యాశే కదా! కాని 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనే హితోక్తిని ప్రగాఢంగా విశ్వసించే ఏపిమాస్ ఈ అత్యాశను నెరవేర్చడానికి నడుంకట్టింది. స్వయంసహాయ ఉద్యమంలో దేశ, విదేశాలలో పేరెన్నికగన్నరీతిలో విశిష్ట సేవలను అందించిన ఏపిమాస్ వారిలో అవగాహన పెంపొందించే కృషి చేపట్టింది.'బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్' (బి ఎం జి ఎఫ్) ఆర్థిక సహకారంతో ముందుగా మూడు పట్టణ ప్రాంతాలలో ఆరోగ్యం, పోషకాహారం, లైంగిక అసమానతల పై ఎస్ హెచ్ జి, ఎస్ ఎల్ ఎఫ్ మహిళలలో , కుటుంబ సభ్యులలో అవగాహన పెంచే 'మార్పు' కార్యక్రమాన్ని 2016 లో ప్రారంభించింది. తిరుపతి, ఒంగోలు పట్టణాలు, హైదరాబాద్ (జి హెచ్ ఎం సి) లోని మురికివాడలలో ఈ కార్యక్రమం అమలు జరిగి విశేషమైన ఫలితాలను సాధించింది. బి ఎం జి ఎఫ్ తోడ్పాటుతో పాటు, ఐ సి డి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ , మెప్మా వంటి ప్రభుత్వ సంస్థల తోడ్పాటును కూడా పొందుతూ ఏపిమాస్ ఈ బృహత్ కార్యక్రమాన్ని అమలుజరిపింది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణపై 'మార్పు' ప్రధానంగా దృష్టిపెట్టింది. ఆరోగ్య కార్యకర్తలు, ఎస్ హెచ్ జి ల మహిళలు, సొంత సిబ్బంది తోడ్పాటుతో గర్భిణులు, బాలింతల గృహసందర్శనలు జరిపి, వారు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారు, ఎంత తీసుకుంటున్నారు, ఎప్పుడు తీసుకుంటున్నారు, పోషకాహారం తీసుకోకపోవడానికి కారణాలేమిటి, గర్భిణిగా లేదా బాలింతగా వున్నప్పుడు ఎటువంటి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపడుతున్నారు, వారికి కుటుంబ సభ్యుల సహకారం ఏ మేరకు వుంటున్నది, గర్భందాల్చగానే అంగన్‌వాడీలలో తమ పేర్లు నమోదుచేసుకుంటున్నారా, అక్కడ ప్రభుత్వం అందించే ఆహారం, ఔషధాలు అందుకుంటున్నారా వంటి అనేక అంశాలపై పరిశీలన జరిపినపుడు దిగ్భ్రాంతిని కలిగించే విషయాలెన్నో బయటపడ్డాయి. వారిలో చాలామంది సరైన పోషకాహారం తీసుకోకపోవడంవల్ల రక్తహీనతతో కునారిల్లుతున్నారు. అంగన్‌వాడీలు అందించే సేవల గురించి, అక్కడ తమ పేర్లు నమోదుచేసుకోవాలని చాలామందికి తెలియదు.వేళ మీరిన తర్వాత ఎప్పుడో ఏదో ఇంత తినడం తప్ప చౌకగానే పోషకాహారం తినవచ్చనే సంగతి, ఆహార వైవిధ్యం గురించి అసలే తెలియదు. ఈ దశలో 'మార్పు' కార్యక్రమం వారిలో అద్భుతమైన అవగాహనను కలిగించింది. కేవలం అవగాహన కలిగించడమే కాకుండా వారు ఆహారం, ఆరోగ్యం విషయంలో తాము చెప్పిన సూచనలను పాటిస్తున్నదీ లేనిదీ 'మార్పు' కార్యకర్తలు ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారు తప్పక ఆచరించే విధంగా చూసేవారు. 'మార్పు' కార్యక్రమంలోని మరొక గొప్ప విషయం గర్భిణులు, బాలింతలకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కలిగించడం. అత్తా మామలు, భార్యాభర్తలు, తల్లీకూతుళ్ళ మధ్య సదవగాహనకు కృషిచేయడం. ఇరుగుపొరుగువారి తోడ్పాటుకూడా అందేలా చూడడం. ఈ ప్రయత్నాలు ఫలించి గర్భిణులు, బాలింతల ఆహార, ఆరోగ్య సంరక్షణలో ఎంతో మార్పు వచ్చింది. అంగన్‌వాడీలలో పేర్ల నమోదు, సేవల స్వీకరణ స్థాయి గణనీయంగా పెరిగింది. రక్తహీనత లోపం నుంచి పలువురు మహిళలు బయటపడినట్టు వైద్య ఆరోగ్యశాఖ గణాంకాలు నిర్ధారించాయి.తక్కువ ఖర్చుతో పొందగలిగే సమతుల పోషకాహారాన్ని, సిరిధాన్యాల వంటి వైవిధ్యభరిత ఆహారాన్ని తీసుకోవడం చెప్పుకోదగినంతగా పెరిగింది. కుటుంబ సభ్యులమధ్య అవగాహనలోకూడా సానుకూల మార్పు వచ్చింది. కాని ఇన్ని ప్రయోజనాలను సాధిస్తున్న ఈ 'మార్పు' కార్యక్రమం కొనసాగింపునకు దాతలు అంగీకరించకపోవడంతో ముగింపు పలకవలసి రావడం అసలైన విషాదం! అటు దాతృత్వ సంస్థలతో, ఇటు ప్రభుత్వ వర్గాలతో 'మార్పు' కొనసాగింపునకు ఏపిమాస్ ఎంతగా ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడం బాధాకరం.ఆరోగ్యకరమైన భవిష్యత్ సమాజాన్ని, సదవగాహనతో కూడిన మహిళా లోకాన్ని నిర్మించే ఇలాంటి కార్యక్రమాన్ని నిజానికి అన్నిచోట్ల అమలుజరపాలి. కాని మొదటికే ముప్పు రావడం దురదృష్టం. ఈ మహోన్నత కార్యక్రమాన్ని మళ్ళీ చేపట్టే సదవకాశంకోసం ఏపిమాస్ సమధికోత్సాహంతో కృషిచేస్తూనే వుంటుంది.



మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

# మహిళా సాధికారత


ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి** అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి కన్సల్టెంట్ : కె.రఘురామరాజు


## లోపలి పేజీలలో ....


- వినూత్నంగా ఏపిమాస్ వార్షికోత్సవం ! ...05
- శతమానం భవతి ! శత శతమానం భవతి !! ...08
- ఏపిమాస్ సిబ్బంది వార్షికోత్సవ అభినందనలు ...15
- 'ధీశాలి' మహిళా ఎఫ్‌పిఓ కు నాబార్డ్ అవార్డు ! ...16
- నాయకులను తయారుచేసే వినాయకుడు ! ...18
- స్ఫూర్తిగా నిలిచిన నలుగురు నాయకురాళ్ళు ! ...19
- సుస్థిర వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు ...25
- ఎనేబుల్ నెట్‌వర్క్ వెబ్ సమావేశం ...26
- కొండకోనల్లో లక్ష విత్తన బంతుల నిక్షిప్తం ! ...29
- మహిళా సంఘ సభ్యులతో మాస్కుల తయారీ ...30
- రెండు పాఠశాలలకు సకల సదుపాయాలు ! ...31
- చిత్తూరు రైతుకు ట్రాక్టర్ పంపిన సోనూసూద్ ! ...32
- బడుగు మహిళలకు అండగా ఎస్‌పిఎంఎస్ ...33



**గమనిక :** 'మహిళా సాధికారత' అనంతమైన భిన్నత్వం నుంచి ఆశావహమైన ఏకత్వానికి వేదిక. ఈ పత్రికలో ప్రచురించే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు పత్రికా నిర్వాహకుల అభిప్రాయాలు కాకపోవచ్చు.


## 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**




మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్స్ : 08413-403118/ 19/20, ఫాక్స్ : 08413-403117 Web: www.apmas.org, E Mail: info@apmas.org


నీ కంటె ఎంత గొప్పవారితో వున్నావని కాదు, వారు నీకు అండగా నిలిచే వారో కాదో ఆలోచించుకో

# వినూత్నంగా, నేత్రపర్వంగా ఏపిమాస్ వార్షికోత్సవం !

– జి. శ్రీనివాస్




2020 జులై 1 వ తేదీన ఏపిమాస్ 19 వసంతాలను పూర్తిచేసుకొని 20వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవాన్ని వినూత్నమైన రీతిలో 'వర్చువల్' (దృశ్యమాధ్యమం ద్వారా) నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ మణికొండ లోని ఏపిమాస్ ప్రధాన కార్యాలయంలో ప్రార్థన గీతం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలైంది. ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.యస్.రెడ్డి అందరికీ స్వాగతం పలుకుతూ ఏపిమాస్ చైర్మన్ శ్రీ కాకి మాధవరావుగారిని , బోర్డు సభ్యులను, ఏపిమాస్ వ్యవస్థాపక సభ్యులు, భాగస్వాములు, దాతృత్వ సంస్థల ప్రతినిధులను, ఏపిమాస్ సిబ్బందిని వార్షికోత్సవానికి ఆహ్వానించారు. 20 సంవత్సరాల ఏపిమాస్ లోగోను ఆవిష్కరించారు. వార్షికోత్సవం సందర్భంగా 'సమున్నతి' సంస్థతో అవగాహన ఒప్పందంపై సంతకాలు జరగడం విశేషం! 'రైతు కోసం' పేరుతో ఏపిమాస్ యూ ట్యూబ్ ఛానల్‌ను కూడా ప్రారంభించారు.

ఏపిమాస్ చైర్మన్ శ్రీ కాకి మాధవరావు గారు మాట్లాడుతూ ఏపిమాస్ 19 వసంతాలను పూర్తి చేసుకొని 20వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఏపిమాస్ సేవలను కొనియాడారు.

అనంతరం మహిళా సంఘ సభ్యులు, రైతు సంస్థల సభ్యులు ఏపిమాస్‌తో వారికి ఉన్న అనుబంధాన్ని గురించి, వారి అనుభవాలను పంచుకున్నారు. కామారెడ్డి పర్యవేక్షణ సభ్యురాలు శ్రీమతి సుజాత, బీహార్ రాష్ట్రంలో ఏపిమాస్ పని చేస్తున్న దిగ్వారా బ్లాక్‌లోని గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి బేబి దేవి, తిరుపతిలోని శ్రీమతి పద్మావతి మహిళా సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి జయమ్మ, చిత్తూరు జిల్లా

పరస్పరం నమ్మకం అనుబంధానికి బలం, వారికోసం అవసరమైతే రాజీపడడం ఆ బంధానికి శాశ్వతత్వం





మదనపల్లెలో యం.టమాట ఫెడరేషన్ లీడర్ శ్రీమతి క్రిష్ణరాధగారు వారి అనుభవాలను క్రింది విధంగా తెలిపారు.

- బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఏపిమాస్ మార్పు ప్రాజెక్టును అమలు చేయడంతో, స్వయం సహాయక సభ్యులు ఆరోగ్యంపైన, పోషణపైన కుటుంబ సభ్యుల ప్రవర్తనలో మార్పు పైన, కమ్యూనికేషన్ పట్ల దృష్టి పెట్టారు. గర్భిణులకు, పాలిచ్చే మహిళలకు ప్రోత్సాహం అందుతున్నది.
- సభ్యులు ఎఫ్‌పిసి స్థాయిలో జరిగిన సామూహిక మార్కెటింగ్ , ఇన్‌పుట్ సేకరణ వంటి కార్యకలాపాలను మరియు ఎఫ్‌పిసి సభ్యుడు / ప్రెసిడెంట్ / బోర్డు సభ్యునిగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను పంచుకున్నారు.
- స్వయం నియంత్రణ ఉద్యమంలో భాగంగా పుస్తక నిర్వహణ, గవర్నెన్స్ మొదలైన వాటిలో కమ్యూనిటీ సభ్యులు శిక్షణలు పొంది వారి సంస్థలను బలోపేతం చేసుకోవటం జరిగింది. సి.ఆర్.పి లకు శిక్షణలు ఇచ్చి ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ వంటి ఇతర రాష్ట్రాలకు పంపటం జరిగింది. జర్మనీ వంటి దేశాలకు సభ్యులు వెళ్లి నేర్చుకునే అవకాశం కలిగింది. క్షేత్ర సందర్శనలు మొదలగునవి నిర్వహించి సంస్థలు వాటి కాళ్ళపై అవే నిలబడేటట్లు చేయటం బాగుంది.
- స్వయం సహాయక సంఘం మహిళలు స్వయం సహాయక సంఘం ద్వారా వ్యవసాయకార్యకలాపాలను చేపట్టవచ్చు. నెలవారీ పొదుపులు, బ్యాంకు లింకేజిలతో పాటుగా రైతు సంస్థల పనుల విషయంలో చురుకుగా పాల్గొనటం జరుగుతున్నది. రైతు సంస్థల కోసం ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసుకొని రైతుల అవసరాలు తీర్చటం ఎంతో బాగుంది.

అనంతరం ఏపిమాస్ వ్యవస్థాపక సభ్యులు, బోర్డు సభ్యులు, దాతలు, సహకారులు, సిబ్బంది, మాట్లాడటం ప్రారంభించారు. వ్యవస్థాపక సభ్యులు శ్రీ పి. కోటయ్యా గారు, డాక్టర్ నందిత రే గారు శ్రీ విజయ్ మహాజన్ గారు, శ్రీ కె.రాజు గారు ఏపిమాస్ విశిష్ట సేవలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. వీరంతా ఈ సందర్భంగా ఏపిమాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ 19 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణంలో ఏపిమాస్‌తో వారికి వున్న అనుబంధాన్ని, అనుభవాలను ఈ క్రింది విధంగా పంచుకున్నారు.

- జవాబుదారీగల బోర్డు సభ్యులు, మంచి నాయకత్వ పటిమ కలిగిన సి.ఇ.ఓ, కష్టపడి పనిచేసే సిబ్బంది నైతిక విలువలు గల సంస్థ
- మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన , అభివృద్ధిలో కమ్యూనిటీ ని ప్రేరేపించి పనిచేయడం
- సహకార సంస్థలను ప్రోత్సహించటం, వాటికి లింకేజి చేయటం సంస్థ బలం
- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆచరణీయ సహకార సంస్థలను ప్రోత్సహించడానికి జర్మన్ కో ఆపరేటివ్ అండ్ రైఫ్ఫైసెన్ కాన్ఫెడరేషన్ (డిజిఆర్.వి) తో దశాబ్దానికి పైగా భాగస్వామ్యం
- ఎన్ ఆర్ ఎల్ ఎమ్, రాష్ట్ర జీవనోపాధి మిషన్‌లు, నాబార్డ్, సెర్ప్, స్త్రీ నిధి, డిజిఆర్ వి, జిఐ సి మొదలగు సంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సహకారంతో ఏపిమాస్ పని చేయడం. హార్టికల్చర్, అగ్రికల్చర్, అగ్రి

మన మనస్సు ఒక అయస్కాంతం ! మంచిని తలిస్తే మంచిని, చెడును తలిస్తే చెడును అది ఆకర్షిస్తుంది

మార్కెటింగ్, మొదలైనవి.

- గవర్నెన్స్, మేనేజ్‌మెంట్, అకౌంటింగ్ , బుక్‌కీపింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్వయం సహాయ సంఘాలు, సమాఖ్యలు, ఎఫ్‌పిఓల విజన్, బిజినెస్ డెవలప్‌మెంట్‌పై శిక్షకుల శిక్షణ రాష్ట్ర, దేశ స్థాయిలో అధికారులకు బ్యాంకర్లు మొదలగువారికి శిక్షణ.
- స్వయం సహాయక సంఘాలు, రైతు సంస్థల ప్రయోజనం కోసం రిసోర్స్ సామగ్రి అభివృద్ధి చేయటం
- ప్రజలు, స్వయం సహాయక సంఘాలు, స్వయం సహాయ సమాఖ్యలు, ఎఫ్.పి.ఓ లకు చేరువకావడం భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వాటిని బలోపేతం చేయడం
- గ్రామీణ జీవనోపాధి కార్యక్రమంలో ఏపిమాస్ ప్రమేయం, ఎఫ్.పి.ఓ లను ప్రోత్సహించడం. విలువ పెంపు, మార్కెటింగ్ వంటి ఎఫ్.పి.ఓ స్థాయి కార్యకలాపాలలో రైతులకు మద్దతు ఇవ్వడం.
- కోడి ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో కమ్యూనిటీ బేస్డ్ మైక్రో ఫైనాన్స్ (సిబిఎంఎఫ్)పై అంతర్జాతీయ సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించడం, డి.జి.ఆర్.వి, జి.ఐ.జడ్ సహకారంతో ఆసియా ఆఫ్రికన్ దేశాల కోసం భారతదేశంలో ఎఫ్.పి.ఓ క్షేత్ర సందర్శన సెమినార్.
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇవ్వడానికి స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ నిధి పనితీరులో రూపకల్పనలో మద్దతు, స్త్రీ నిధి దాని విధానాలను రూపొందించడానికి, విజయవంతంగా పని చేయడానికి సహాయపడింది.
- చిన్న , మార్జినల్ రైతులు, వలస కార్మికులకు మద్దతుగా కోవిడ్ మహమ్మారి సమయంలో చేసిన కార్యక్రమాలు ఎంతగానో ప్రశంసలను పొందాయి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన నిర్ణయాలను ప్రభావితం చేయడానికి పాలసీ అద్వకసీ, ముఖ్యంగా మహిళలు, రైతుల అభ్యున్నతి కోసం పని చేయటం.

పైన పేర్కొన్న విధంగా వారి వారి మాటల్లో అభినందనలు వెల్లువెత్తాయి. వారు ఏపిమాస్‌కు కొన్ని సలహాలు సూచనలు కూడా ఇచ్చారు. అవి:

- స్వయం సహాయ సంఘాలు, సమాఖ్యల పరంగా పట్టణాలలో కోవిడ్ కాలంలో పోషకాహారం, జెండర్ అంశాలు, ఆరోగ్యం, పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశాలపై మరింత దృష్టిపెట్టాలి.
- పట్టణ సూక్ష్మ ఉత్పత్తి వ్యవస్థలపై దృష్టి పెట్టాలి. జీవనోపాధి ప్రమోషన్ కోసం ఏన్.ఆర్.యల్.యం సహకారాన్ని తీసుకొని పని చేయాలి.
- ఏపిమాస్ చేసిన అద్భుతమైన పని వలస కార్మికులకు, పట్టణ పేదలకు మద్దతునివ్వడం. ఇది కొనసాగాలి.
- వివిధ ప్రాజెక్టుల ద్వారా మహిళల అభివృద్ధి ప్రధాన భావనను నిర్వహించండి. యఫ్.పి.ఓ లు సభ్యుల జీవనోపాధిపై దృష్టి పెట్టాలి.
- పిరమిడ్ దిగువ నుండి చిన్న మరియు మార్జినల్ సంస్థలకు (ప్రాధమిక ప్రాసెసింగ్ యూనిట్లు, వస్త్ర పరిశ్రమలు) విలువ అదనంగా, పెరుగుతున్న కమ్యూనిటీ బలమైన నెట్‌వర్క్‌కు గ్రాస్ రూట్ స్థాయిలో మద్దతు ఇవ్వడానికి సంస్థకు సహాయపడుతుంది.
- స్వయం నియంత్రణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం స్వయం సహాయక సంఘాలను, సమాఖ్యలను మరింత బలోపేతం చేయాలి.
- చిన్న తయారీ, డిజిటల్ మరియు వస్త్రాలు వంటి రంగాలలో ఫైనాన్స్ అవసరమయ్యే వివిధ కార్యకలాపాలలో ఏపిమాస్‌తో కలిసి పని చేయడానికి స్త్రీనిధి ఆసక్తిగా వుంది.
- అందరు భాగస్వాములను వర్చువల్‌గా, వాస్తవంగా అనుసంధానించే ప్రయత్నం చేయాలి.

కోవిడ్ సమయంలో కూడా ఇంత చక్కటి సమావేశాన్ని నిర్వహించినందుకు ముఖ్యంగా ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.యస్.రెడ్డి గారిని, ఏపిమాస్ సంస్థను అందరూ అభినందించారు. ■


**బలం అంటే ఇష్టంలేనివాటిని నాశనం చేయడం కాదు , ఇష్టమైనవాటిని కష్టమైనా సృష్టించుకోవడం**

# శతమానం భవతి ! శత శతమానం భవతి !!

## ఏపిమాస్‌కు 19 వార్షికోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు

*– ఆంగ్ల సందేశాలకు తెలుగుసేత: జి. శ్రీనివాస్, ఎం. నాగిరెడ్డి, డి. నాగలక్ష్మి*

అభివృద్ధి రంగంలో ఏపిమాస్ తన విశిష్ట సేవలతో 19 సంవత్సరాల ప్రస్థానం పూర్తి చేసుకుని, 20 వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంలో జులై 1 వ తేదీన వినూత్నంగా వార్షికోత్సవాన్ని నిర్వహించింది. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏపిమాస్ వ్యవస్థాపక సభ్యులు, అభివృద్ధిరంగ ప్రముఖులు, భాగస్వాములు, దాతృత్వ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రభుత్వేతర రంగాలలోని ఏపిమాస్ శ్రేయోభిలాషులు, పాలకవర్గ సభ్యులు మరెందరో ముఖ్యులు ఏపిమాస్ ఇన్నేళ్ళుగా సాగించిన విశిష్ట కృషిని ప్రశంసించారు. ఆత్మీయ అభినందనలు అందించారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో దశాబ్దాలపాటు ఏపిమాస్ తన ఉత్తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు, మనసారా ఆశీర్వదించారు. ఆ వివరాలను వారి మాటలలోనే తెలుసుకుందాం.



*టక్కర్ ఎస్ పి, విశ్రాంత ఐ ఎ ఎస్*

### *ఈ ఉద్యమాన్ని మా జీవితంలో ఒక భాగం చేసినందుకు ధన్యవాదాలు*

ఏపిమాస్ 20 వ వసంతములోకి అడుగు పెట్టిన సందర్భంగా ఏపిమాస్ అభివృద్ధిలో పాలు పంచుకొంటున్న మీ అందరికీ, మీ విశిష్ట నిస్వార్థ సేవలకు నా సాదర శుభాకాంక్షలు! సుమారు 21 సంవత్సరాల క్రితం, స్వయం సహాయ ఉద్యమాన్ని, సర్వ ప్రాతినిధ్య ప్రగతి (ఇన్ క్లూజివ్ గ్రోత్) ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ఒక సంస్థాగత నిర్మాణాన్ని రూపొందించడానికి నేను మిమ్మల్ని (సి ఎస్ రెడ్డి గారిని), విజయ్ మహాజన్‌ను కలిసినప్పుడు మన ముందు రెండు అవకాశాలు ఉన్నాయి. మహిళల బ్యాంకును ఏర్పాటు చేయడమా, లేక దేశంలో సామాజిక సాధికార సాధన ఉద్యమానికి తోడ్పాటునందించే ఒక ప్రభుత్వేతర సంస్థను ఏర్పాటు చేయడమా అనేవే ఆ రెండు అంశాలు. ఏపిమాస్ ఏర్పాటుకు మొదటి మద్దతు డి ఎఫ్ ఐ డి ద్వారా లభించగా, విజయ్ మహాజన్ ఈ సంస్థకు సైద్ధాంతిక ప్రాతిపదికను సమకూర్చారు. మీరు ఎంతో సహృదయంతో 'కేర్ ఇండియా' లో మీ పదవిని వదులుకుని ఏపిమాస్‌కు నాయకత్వం వహించడానికి అంగీకరించారు. ఏపిమాస్ తన ప్రస్థానంలో ఎంతో ముందుకు వెళ్ళింది. ఈ ఉద్యమానికి సుస్థిరత్వాన్ని కలిగించి, మా జీవితంలో భాగంగా చేసినందుకు ఏపిమాస్ సంస్థలోని అందరికీ, సహభాగస్వాములకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఏపిమాస్ సంస్థ, దాని భాగస్వాములు ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, సర్వ ప్రాతినిధ్య ప్రగతిపూర్వక సమాజాన్ని సృష్టించడంలో ఘనవిజయం సాధించాలని నా ఆకాంక్ష. – టక్కర్ ఎస్ పి , విశ్రాంత ఐ ఏ ఎస్.

### *పేదల సంస్థలను, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేస్తున్న ఏకైక సంస్థగా ఏపిమాస్ ఎదిగింది: మల్లారెడ్డి*

గత 19 ఏళ్ళలో ఏపిమాస్ బలోపేతమై ఒక భారతదేశంలో పేదలు, అట్టడుగున ఉన్న ప్రజల సంస్థలను, వారికి సౌకర్యాలు కల్పించే ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడానికి ఏకైక సంస్థగా ఎదిగింది. ఇది ప్రభుత్వ సంస్థలతో కలిసి



మల్లారెడ్డి, డైరెక్టర్ ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్

పని చేసే ప్రొఫెషనల్, మంచి పనితీరు గల స్వచ్ఛంద సంస్థగా ప్రత్యేకతను కలిగి ఉంది. తద్వారా పేదలకు అనుకూలమైన, లైంగిక పరమైన, పర్యావరణ అనుకూలమైన ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయడంలో ఏపిమాస్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది. శ్రీ సి.ఎస్. రెడ్డి గారి చురుకైన నాయకత్వం, ఏపిమాస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ దూరదృష్టి, నిబద్ధత, దిశానిర్దేశం ముఖ్యంగా ఏపిమాస్ అభివృద్ధికి, విజయాలకు దోహదపడ్డాయి. ఏపిమాస్ 20వ వార్షికోత్సవం సంవత్సర వేడుకలు అభివృద్ధికి ప్రతిబింబాలు. పేదలను, వారి సంస్థలను సాధికార పరిచేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా సంబంధిత సమర్థవంతమైన సంస్థగా ఏపిమాస్ మరింత అభివృద్ధి చెందుతుందని నేను దృఢంగా భావిస్తున్నాను. ఏపిమాస్ అన్ని కార్యక్రమాలలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను

### *శిక్షణలలో దేశ విదేశాలలో చెరగని ముద్ర: ఫెర్నాండెజ్*




ఏ పి ఫెర్నాండెజ్

ఏపిమాస్‌లో గొప్ప విజయవంతమైన ఇన్నింగ్స్‌లో భాగస్వాములైన మీ అందరిని ఆలింగనం చేసుకోవడానికి, చేతులు కలపాలని నేను కోరుకుంటున్నాను. కాని "కరోనా" దీనిని నెరవేరకుండా చేస్తున్నది. ఏపిమాస్ ఆంధ్రాలో, భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో, ముఖ్యంగా బీహార్లో స్వచ్ఛంద రంగానికి మార్గదర్శకత్వం వహిస్తున్నది. స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయడం, శిక్షణలు ఇవ్వడం లాంటి విషయాలమీద అద్భుతమైన కృషి చేసింది ఏపిమాస్. ఉత్తమ శిక్షణా కార్యక్రమాలతో విదేశాలలో కూడా తన ముద్ర వేసింది. ప్రభుత్వం, స్వచ్ఛంద రంగం మధ్య సమతుల్యతను కొనసాగించగలిగింది. ఇది ప్రజల సంస్థలను నిర్మించడానికి, వనరులను సమకూర్చుకోవడానికి ఈ సంస్థలు స్వయంసేవపై దృష్టి సారించాయి. స్థానిక జీవనోపాధికి మద్దతు ఇస్తాయి. కునారిల్లిన వ్యవసాయ రంగాన్ని తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పాదకతను పెంచి, సుస్థిరాభివృద్ధి దాయకంగా చేస్తాయి. ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడిస్తాయి. రైతులను మార్కెట్లతో, సాంకేతిక సహాయ సంస్థలతో అనుసంధానిస్తాయి. మన సమాజంలో ప్రాముఖ్యతను పెంచుకుంటున్న పౌర సమాజ సంస్థలలో పేదల సమూహాలను ప్రోత్సహించడంలో ఏపిమాస్ దీక్ష వహించింది. బోర్డు ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు ఈ సంస్థకు బలం. సి.ఎస్. రెడ్డిగారు అత్యుత్తమ సిఇఓ గా, నమ్మకమైన స్నేహితుడుగా, ఉత్తమ మార్గదర్శిగా ఏపిమాస్ అంకితభావంతో పని చేస్తున్నది. భవిష్యత్తులో ఏపిమాస్ అన్ని విధాలా ఉత్తమోత్తమ ఫలితాలను, విజయాలను సాధించాలని కోరుకుంటున్నాను.

*– అలోసియస్ ప్రకాష్ ఫెర్నాండెజ్*

### *ప్రభుత్వ, ఎన్ జి ఓ, సివిల్ సొసైటీ భాగస్వామ్యంతో కూడిన గొప్ప నమూనాను రూపొందించారు*



చిరంజీవ్ చౌదరి

సి ఎస్ రెడ్డి గారూ ! మీకు, ఏపిమాస్ శక్తివంతమైన క్రియాశీలక బృందానికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. మీరు మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన, అభివృద్ధిలో సమాజ పాత్ర పట్ల ప్రశంసనీయమైన పని చేశారు. అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి గరిష్ఠంగా వనరులను వినియోగించుకోవడానికి మీరు ప్రభుత్వ, ఎన్జీఓ, సివిల్ సొసైటీ భాగస్వామ్యంతో కూడిన మంచి నమూనాను కూడా సృష్టించారు. కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నాను. నా శుభాకాంక్షలు. *–చిరంజీవ్ చౌదరి, ఐఎఫ్ఎస్ ..కమిషనర్, హార్టికల్చర్*

ఏమి అన్నావనేదానికంటె ఎలా అన్నావనేది ముఖ్యం , మనసును ఒప్పించినా నొప్పించినా అది మాటతీరే !



### *గర్వకారణం : పి. కోటయ్య*

**ముం**దుగా ఏపిమాస్ 19 సంవత్సరాలను పూర్తి చేసుకొని 20 వసంతంలోనికి అడుగుపెడుతున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. ఏపిమాస్ వ్యవస్థాపకులలో నేను కూడా ఒకడిని అనే భావన నాకు ఎంతో గర్వకారణం. వ్యవస్థాపకులలో ఇంకా శ్రీ యుగంధర్ గారు, శ్రీ స్మరజిత్ రే గారు మన మధ్యలో లేరు. కానీ వారి ఆశయాలు మన మధ్యలో ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపిమాస్‌ను ప్రారంభించాము. మహిళా సంఘాలతో మొదలుపెట్టి, వాటితో పాటు రైతుల కోసం రైతు సంస్థలు కూడా ఏర్పాటు చేసి పని చేయటం చాలా బాగుంది. ఏపిమాస్ ఎదుగుదలకు సంస్థలతో పాటుగా, ఏపిమాస్ పాలకవర్గ సభ్యులు, సి.ఇ.ఓ శ్రీ సి.యస్.రెడ్డి గారి నాయకత్వం ప్రధాన కారణం. **– డాక్టర్ పి .కోటయ్య, ఏపిమాస్ వ్యవస్థాపకులు, తొలి ఛైర్మన్**



### *పేదల సామర్ధ్యాన్ని వెలికితీసే శక్తి ఏపిమాస్ !*

**ఏ**పిమాస్‌ని మొదలు పెట్టినప్పుడు ఎంతగానో అనుభవం ఉన్నవారు అందరూ కలిసి చర్చించి, మహిళా సంస్థల అవసరాన్ని గుర్తించి ఇలాంటి సంస్థ అవసరమని భావించాము. పేదల దగ్గర సామర్ధ్యం ఉంటుంది. దాన్ని బయట తీయగలిగే శక్తి ఒకటి కావాలి. అదే ఏపిమాస్. పేదవారికి కొంత చెప్పగలిగితే చాలు, వాళ్ళే మనకు నేర్పించే స్థాయికి వస్తారు. మహిళా సంఘాలు మొదలు పెట్టటం, దానిద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించటం చాల బాగుంది. అప్పట్లో రాష్ట్రంలోని మహిళా సంఘాలు ప్రధానమంత్రి గారి ఎదుట ఒక ప్రదర్శన కూడా చేసి వాటి శక్తిని చాటాయి. ఇప్పుడైతే మహిళా సంస్థలు రాష్ట్ర, దేశ స్థాయిలలో విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. **– శ్రీ కె. రాజు, విశ్రాంత ఐ ఏ ఎస్, ఏపిమాస్ వ్యవస్థాపకులు**



### *దేశ విదేశాలలో ఏపిమాస్ ఖ్యాతి !*

**ఏ**పిమాస్ 19 సంవత్సరాలను పూర్తి చేసుకొని 20 వసంతాలలో అడుగుపెడుతున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. ఏపిమాస్ దేశ స్థాయిలో మహిళా సాధికారత సాధించటం మన అందరికి గర్వకారణంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో మొదలై దేశ, విదేశాలలో పని చేస్తున్నది. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ఒక రిసోర్స్ సంస్థ ఇంతగా పనులు చేస్తూ ముందుకు వెళ్తుండడం గొప్ప విషయం. వ్యవస్థాపకులలో ఒకడిగా నాకు ఎంతోగర్వంగా ఉంది. **– శ్రీ విజయ్ మహాజన్, ఏపిమాస్ వ్యవస్థాపకులు**



### *ఆచరించి చూపడమే ఏపిమాస్ విజయ రహస్యం !*

**ఏ**పిమాస్ అంచెలంచలుగా ఎదగటానికి వ్యవస్థాపకుల పాత్ర ఎంతగానో ఉంది. వేరే ఏదైనా సంస్థలలో కానీ ఏదైనా వ్యవస్థలో కానీ ఏదైనా ఒక పని జరిగితే వాళ్లు పుస్తకాలలో రాసి పెడతారు. కానీ ఏపిమాస్‌లో జరిగిన ప్రతి పనిని ఆచరణలో పెడతారు. కాబట్టి ఇంతగా అభివృద్ధి చెందుతుంది. ఇందులో నాతో పాటు బోర్డు సభ్యులు, ముఖ్యంగా ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.యస్.రెడ్డి గారి పాత్ర ఎంతగానో ఉంది. **– శ్రీ కాకి మాధవరావు ఏపిమాస్ ఛైర్మెన్**



### *మరింత కొత్తదనం తేవాలి ... తెస్తుంది*

**'మా**స్' వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు గ్రామీణ పేదలకోసం, ముఖ్యంగా స్వయం సహాయక సంఘ సభ్యుల ప్రయోజనం కోసం మరెన్నో కొత్త కార్యక్రమాలను ఏపిమాస్ నిర్వహించాలని నేను కోరుకుంటున్నాను. మరింత కొత్తదనాన్ని తెస్తుందనడంలో సందేహంలేదు. ఈ వేడుకలో ప్రత్యక్షంగా పాల్గొని ఉంటే నేను మరింత సంతోషించేవాణ్ణి. నేను సమావేశానికి హాజరు కాకపోయినా నా మనసంతా అక్కడే వున్నది. ***– శ్రీ విజయకుమార్, సిజిఎం, నాబార్డ్***


**తోడు లేకపోతే చిన్న ప్రయాణమైనా నరకమే , మనసుకు నచ్చిన తోడుంటే నరకంలోనైనా స్వర్గమే !**

*బడుగువర్గాల సాధికారతకు కేంద్రబిందువు ఏపిమాస్ !*



ఏపిమాస్ 20 వ సంవత్సరపు ప్రారంభోత్సవం ఎంతో అద్భుతంగా, ఉత్తేజకరంగా సాగింది. సమావేశంలో వ్యవస్థాపక సభ్యులను చూడటం, వారు మాట్లాడింది వినడం చాలా బాగుంది. అభివృద్ధి రంగంలో ఏపిమాస్ ఏవిధంగా ముమ్ముందుకు సాగుతున్నదో వారి అనుభవాలను పంచుకున్నారు. వారి అంచనాలకు అనుగుణంగా ఏపిమాస్ బోర్డు మార్గనిర్దేశంలో, సి.ఇ.ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయం. డాక్టర్ కోటయ్య గారు, శ్రీ రాజు గారు, శ్రీ ఫెర్నాండెజ్ గారు, శ్రీ విజయ్ మహాజన్ గారు, శ్రీమతి నందితా రే గారు మొదలైనవారు మాట్లాడుతున్నప్పుడు చరిత్రను చూస్తున్నట్లుగా ఉంది. వారి దూరదృష్టికి ధన్యవాదాలు. గత 19 సంవత్సరాలుగా, ఏపిమాస్ సంఘాలకు, సంస్థలకు, బలహీన వర్గాలకు సాధికారత ఇవ్వడానికి కేంద్ర బిందువుగా మారింది. ప్రభుత్వాలకు, దాతృత్వ సంస్థలకు, ఏజెన్సీలకు ఎంతగానో నమ్మదగిన భాగస్వామి ఏపిమాస్! ఇది గొప్ప విజయం! శ్రీ రాజు గారు, శ్రీ జయేష్ రంజన్ గారు సూచించిన విధంగా ఈ చర్చలు ఏపిమాస్ భవిష్యత్తు ఎజెండాను కూడా తెరపైకి తెచ్చాయి. సి ఎస్ రెడ్డి గారూ, మీ నాయకత్వంలో ఏపిమాస్ తదనుగుణంగా స్పందించి అంచనాలకు దీటుగా నిలుస్తుందని నేను దృఢంగా నమ్ముతున్నాను! స్వయం సహాయ సంఘాలకు, ఎఫ్‌పిఓలకు మద్దతు ఇవ్వడంలో ఏపిమాస్ సాధించిన విజయాలు ఎంతో గుర్తింపును తెచ్చిపెట్టాయి. కోవిడ్ –19 సహాయక చర్యలలో ఏపిమాస్ పోషించిన పాత్ర ఎంతో ఆదర్శప్రాయమైనది. వ్యక్తిగత అవసరాలను, పొంచివున్న ముప్పును సైతం మరచిపోయి, శ్రీమతి కళామణిగారి నేతృత్వంలో సిబ్బంది ఉప్పొంగే ఉత్సాహంతో హృదయపూర్వకంగా సహాయక చర్యల్లో మునిగిపోయారు! ఈ సహాయ కార్యక్రమాలను నేను వ్యక్తిగతంగా చూసే అవకాశం కల్పించినందుకు శ్రీ సి.యస్ రెడ్డి గారికు ధన్యవాదాలు. వైస్ చైర్‌పర్సన్ సూచించిన విధంగా ఏపిమాస్ అన్ని విజయాల వివరాలను ఒక పుస్తకంగా తీసుకురావడం మంచిది. ఏపిమాస్‌కు 'ఏబిమాస్' గా తిరిగి పేరు పెట్టాలని శ్రీ విజయ్ మహాజన్జీ చేసిన సూచన కూడా తప్పక పరిగణించాల్సిన అవసరం ఉంది. ఈ అద్భుతమైన కార్యక్రమాల్లో నన్ను కూడా భాగస్వామిగా చేసిన సంస్థకు, బోర్డుకు ముఖ్యంగా శ్రీ సి.యస్. రెడ్డి గారికి మరోసారి ధన్యవాదాలు! **– శ్రీ పి. మోహనయ్య, ఏపిమాస్ బోర్డు సభ్యులు**

*సంస్థలలో సామాజిక స్ఫూర్తిని రగిలిస్తున్న ఏపిమాస్ !*



ఏపిమాస్ 19 సంవత్సరాలను పూర్తి చేసుకొని 20 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. వ్యవస్థాపకులు, బోర్డు సభ్యులు, సి.ఇ.ఓ, సిబ్బంది అందరు ఏకమై సంస్థల అభివృద్ధి కోసం పని చేయటం బాగుంది. కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో భాగంగా సభ్యులను సంస్థలుగా ఏర్పాటు చేసి, వాటిని బలోపేతం చేసే బాధ్యత ఏపిమాస్ తీసుకున్నది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో కలిసి అందరి సహకారంతో ఎంతగానో ఎదుగుతున్నది. సంస్థలలో సభ్యుల మధ్య సామాజిక స్ఫూర్తి రగిలిస్తూ సభ్యులలో నమ్మకాన్ని పెంచి బలోపేతం చేస్తున్నది. **– శ్రీ జయేష్ రంజన్, ఐ ఏ ఎస్, ఏపిమాస్ బోర్డు సభ్యులు**

*నాకూ భాగస్వామ్యం గర్వకారణం !*



ఏపిమాస్ 19 సంవత్సరాలను పూర్తి చేసుకొని 20 వసంతాలలో అడుగుపెడుతున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. ఇంత చక్కగా పని చేస్తున్న ఏపిమాస్ సంస్థలో నేను కూడా ఒక బోర్డు సభ్యురాలిగా పని చేసినందుకు నాకు ఎంతగానో గర్వంగా ఉంది. జర్మనీ లాంటి దేశంలో ఉన్న సహకార సంస్థలను అధ్యయనం చేసి మన రాష్ట్రంలో, మన దేశంలో ఏపిమాస్ ఇటు మహిళా సంఘాలు, అటు రైతు సంస్థలు ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తుండడం అభినందనీయం. **– శ్రీమతి మహపరా అలి గారు, ఏపిమాస్ బోర్డు మాజీ సభ్యురాలు**

**అన్ని అభిప్రాయాలూ వాస్తవాలు కావు ; సహృదయంతో , సదవగాహనతో ఆలోచిస్తేనే నిజం నిగ్గుతేలేది**

## *ఇతర పౌర సమాజ సంస్థల కంటె ఎంతో భిన్నమైన విశిష్ట సేవలకు చిరునామా ఏపిమాస్ !*



*నందితా రే*

ఏపిమాస్ ఛైర్ పర్సన్ శ్రీ మాధవరావు గారూ, డైరెక్టర్లు, సిబ్బంది, సహ వ్యవస్థాపక సభ్యులు, మాజీ డైరెక్టర్లు, వాటాదారులు, శ్రేయోభిలాషులారా! ఏపిమాస్ 19వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ, 20వ సంవత్సరపు ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ శుభ తరుణంలో మన సుందరమైన, సుపరిచితమైన కార్యాలయంలో కాకపోయినా, దూరంనుంచైనా ఈ పర్వదినంలో మీతో పాలు పంచుకుంటున్నందుకు నాకు ఎంతో సంతృప్తిగా, ఆనందంగా వుంది. ఈరోజు ఏపిమాస్ సాధించిన విజయాలు చాలా గొప్పవని నాకు తెలుసు. నా దివంగత భర్త స్మరజిత్ రే ఈరోజు మనతో వుండి వుంటే చాలా సంతోషంగా, ఎంతో గర్వంగా ఉండేవారని నాకు తెలుసు. ఏపిమాస్‌తో దాదాపు రెండు దశాబ్దాల నా అనుబంధాన్ని, దాని డైరెక్టర్ల బోర్డులో 15 సంవత్సరాలు గడిపినప్పుడు, ఈ అనుభవం అనేక ఇతర పౌరసమాజ సంస్థల నుండి చాలా భిన్నంగా ఉందని నేను గ్రహించాను. స్వయం సహాయం, కమ్యూనిటీ ఆధారిత సంస్థలను ప్రోత్సహించడం, మద్దతు ఇవ్వడం దాని ప్రాథమిక లక్ష్యం. ఏపిమాస్ మొదట పాలకవర్గంలోకి సభ్యులను తీసుకోవడంలోను, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలోను గొప్ప సామర్థ్యాన్ని చూపించింది. పౌర సమాజ సంస్థలు, ప్రభుత్వం, బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల నాయకులు, ఇతర సహాయక సంస్థలు, దాతలు ఏపిమాస్ భాగస్వాములుగా ఉన్నారు. వారిలో ఎక్కువమంది ఏపిమాస్‌తో ఏదో ఒక రూపంలో తమ అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ స్థాయి సౌహార్ద్రత, ఐక్యత సాధించడం నిజంగా ఒక విజయం ! దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుని వుండగా, కనీవినీ ఎరుగని మహమ్మారితో సతమతమవుతున్న తరుణంలో ఈ విజయాలు ఎంతైనా స్ఫూర్తిదాయకం!

ఈ కల్లోల దృశ్యాలలో కొన్ని ప్రకాశవంతమైన కోణాలు లేకపోలేదు. వాటిలో ఒకటి, వ్యవసాయ ఉత్పత్తి. ఇది అన్ని అంచనాల ప్రకారం 2019-2020 సంవత్సరంలో పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తి చాలా సంవత్సరాలుగా తక్కువగా, లేదా ఎదుగూబొదుగూ లేకుండా ఉంది. జిడిపిలో అద్భుతమైన వృద్ధి ఉన్నప్పటికీ, దీనివల్ల పట్టణ-గ్రామీణ అసమానతలకు దారి తీసింది. అందువల్ల, వ్యవసాయ ఉత్పత్తిలో ఈ అభివృద్ధి రైతుల కిరీటంలో ఒక కలికితురాయి లాంటిది. అయితే, వారికి అర్హతకు తగిన ఫలితం వారికి దక్కడంలేదు. ఏపిమాస్ కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంతో తన గ్రామీణ జీవనోపాధి సహాయ కార్యక్రమాలలో పని చేసింది. ప్రస్తుతం, రైతు ఉత్పత్తి సంస్థలను (ఎఫ్‌పిఓలు) ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తున్నది. కోవిడ్ మహమ్మారి సమయంలో పేదలకు, రైతులకు అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టింది. రైతుల ఎంపికలను పరిమితం చేసే వివిధ సంకెళ్ళ నుండి వ్యవసాయాన్ని విముక్తి చేయడంతో పాటు, వ్యవసాయ ఆదాయం, ఉపాధి రెండింటి వృద్ధికి సరైన కార్యక్రమాలను ఏపిమాస్ నిర్వహిస్తున్నది. భవిష్యత్తులో ప్రభుత్వం, పౌర సమాజం కలిసి మరింత ఫలప్రదంగా పని చేయగలవని ఆశిద్దాం.

చివరగా, ఏపిమాస్ విజయ పరంపర కొనసాగించడానికి ప్రత్యేకమైన కీలక పాత్రను పోషిస్తున్న మా సిఇఓ శ్రీ సి. ఎస్. రెడ్డి గురించి నేను ప్రస్తావించాలనుకుంటున్నాను. సంస్థ ప్రారంభమైనప్పటి నుండి ఆ పదవిలో ఆయన ఉండటం మన అదృష్టం. ఆయన లేకుండా మనం ఈనాటి ఈ స్థానానికి చేరుకోవడం సాధ్యమయ్యేది కాదు, ఏపిమాస్ తాను ఎంచుకున్న నైతిక విలువలను కాపాడుకోగలిగేవారం కాము. ఒక సంస్థ సుదీర్ఘమైన, ఆకట్టుకునే విజయాలను, సామర్థ్యాలను నేడు మనం గర్వంగా చూస్తున్నాం. ఏపిమాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు ... రాబోయే దశాబ్దాలకు శుభాకాంక్షలు !

*– నందితా రే, వ్యవస్థాపక సభ్యురాలు, ఏపిమాస్*

**మాటల్లో కాఠిన్యం , మనసులో మెత్తదనం మంచివారి నైజం ; అది నటనలు తెలియని సౌజన్య తత్వం**

### ఏపిమాస్ కు సహకరిస్తాం !



అభివృద్ధి పథంలో భాగంగా ఏపిమాస్ గ్రామీణ, పట్టణ స్థాయిలలో మహిళా సంఘాలు సమాఖ్యలు ఏర్పాటు చేసి ప్రభుత్వంతో కూడా కలిపి పనిచేస్తూ ముందుకు వెళ్తున్నది. అదేవిధంగా రైతు సంఘాలు, రైతు సంస్థలను కూడా ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించటం చాలా బాగున్నది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతిలో భాగంగా రాష్ట్రాన్ని అందరు కలిసి అభివృద్ధి పథంలో నడిపించాలని, మెప్మా, సెర్ప్‌లతో, ఇతర సంస్థలతో కలిపి పనిచేసి పేదరిక నిర్మూలన కు మరింత దోహదపడాలి. ప్రభుత్వంనుంచి మాలాంటి అధికారుల సహకారం ఏపిమాస్‌కు ఉంటుంది. **– డాక్టర్ ఎన్. సత్యనారాయణ, ఐ ఏ ఎస్**

### పట్టణ ప్రగతిలో ఏపిమాస్ కీలక పాత్ర !



ఏపిమాస్ అంచెలంచెలుగా ఎదుగుతుండడం చాలా చాలా సంతోషదాయకం. పట్టణ ప్రగతిలో ఏపిమాస్ ప్రధాన పాత్ర పోసించింది. గ్రామీణ, పట్టణ సాయిలలో మహిళా సంఘాలను, రైతు సంస్థలను ఏర్పాటు చేసి పనిచేస్తున్నది. ఏపిమాస్ ఇంతటి విజయంలో సి.ఇ.ఓ శ్రీ సి.యస్ రెడ్డి గారి పాత్ర ఎంతైనా ఉంది ప్రభుత్వం తరపున కావాల్సిన సహకరం అందిస్తామని తెలిపారు.

**– శ్రీ. జనార్దన్ రెడ్డి, ఐ ఏ ఎస్**

### అంతర్జాతీయంగా ఎదిగిన ఏపిమాస్ !



ఏపిమాస్‌తో ఇండియాలోనే కాక ఆసియా స్థాయిలో మాకు ఎంతో అనుబంధం వుంది. ఏపిమాస్ డి.జి.ఆర్.వి కి ఇండియా లోని పార్టనర్ గానే కాకుండా ఏసియాలో కూడా మాకు పార్టనర్. ఇండియాతో పాటు ఏసియాలో కుడా ఏపిమాస్ కెపాసిటి బిల్డింగ్ చేయటం, సంస్థల బలోపేతం కోసం అధ్యయనాలు చేపట్టటటం, రేటింగ్‌లు చేయటం, సెమినార్‌లు నిర్వహించటం జరుగుతున్నది. ముందుగా ఒక రాష్ట్రంతో మొదలై, దేశాలు, అంతర్జాతీయంగా ఏపిమాస్ పనిచేస్తూ సంస్థల అభివృద్ధి కోసం పాటుపడుతున్నది. సంస్థలలో స్వయం నియంత్రణ ఉద్యమం కార్యక్రమాలు చేపట్టటం మాకు చాలా సంతోషంగా ఉంది. గత 12 సంవత్సరాలుగా ఏపిమాస్‌తో కలిసి పనిచేస్తున్నాము. రాబోవు రోజులలో కూడా ఇంకా సంస్థల అభివృద్ధి కోసం కలిసి పనిచేయటం జరుగుతుంది. డి.జి.ఆర్.వి సంస్థ ముఖ్యలు శ్రీ అన్డ్రియాస్ కపాస్ గారు కూడా ఏపిమాస్ వారికి అందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. **– శ్రీ కోర్బినియన్, డి.జి.ఆర్.వి ఆసియా కోఆర్డినేటర్**

### ఏపిమాస్ విలువలకు ప్రతిరూపం !



ఏపిమాస్ సంఘాలతో, ఫెడరేషన్స్‌తో చేసిన కార్యక్రమాలు మాకు మంచి ప్రోత్సాహాన్నిచ్చాయి. ఇందుకు కారణం సిబ్బంది అంకితభావం, మంచి యాజమాన్యం. ఇంతకాలం ఏపిమాస్‌తో కలసి పని చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా ఏపిమాస్ తాను చేపట్టే కార్యక్రమాలలో కనపరిచే నూతనత్వం, పని పట్ల నిజమైన అంకిత భావం, అట్టడుగు ప్రజల పట్ల, వారి అభిప్రాయాల పట్ల కనపరిచే గౌరవభావం ఎంతైనా అభినందనీయం. మేము కూడా ఏపిమాస్ నుండి చాలా నేర్చుకున్నాము. గత కొన్ని నెలలుగా కోవిడ్–19 కారణంగా అంతటా విపత్కరమైన పరిస్థితులున్నా కూడా ఏపిమాస్ సిబ్బంది, వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకవర్గం, డైరెక్టర్లు, దాతృత్వ సంస్థలు అందరూ కలసి విజయవంతంగా సహాయ కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయం! ఈ సందర్భంలో ఏపిమాస్ ప్రగతి గమనం మరింత విజయవంతంగా కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాము. **– డెబ్బీ, డేవిడ్ ఫ్లెచర్**

**ముందడుగుతో బలం , కలసి నడవడంతో ఐకమత్యం , ఒకరికొకరు నిలవడంతో అనుబంధం**

## *ఇతర ఎన్ జి ఓ లకు లైట్ హౌస్ లా వెలుగులు పంచే ఏపిమాస్ !*



**నా** ప్రియమైన ఏపిమాస్ కుటుంబ సభ్యులకు, గ్రామీణ పేద మహిళలకు మీ అమూల్యమైన సేవలతో 20వ సంవత్సరంలోకి మీ ప్రస్థానం ప్రారంభించినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏపిమాస్ భవిష్యత్తులో సిల్వర్ జూబ్లీ మరియు గోల్డెన్ జూబ్లీలు జరుపుకోవాలి. గత 19 ఏళ్లుగా మీ ప్రయాణం ఎన్జీఓ చరిత్రలో అసమానమైనరీతిలో అనేక విశిష్ట సేవలకు, విజయాలకు చిరునామాగా మారింది. విలువలతో కూడి, దూరదృష్టి ప్రధానంగా ఉత్తమ నిర్వహణ సిబ్బంది ఉత్సాహభరితమైన నిబద్ధత, అంకితభావం కొలమానంగా వుంది. సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డి తన దీర్ఘకాల విశేష అనుభవంతో ఆరంభం నుండి ఏపిమాస్‌ను విరామం లేకుండా విజయవంతంగా నడిపిస్తున్నారు. ఏపిమాస్ బోర్డు మంచి విషయ పరిజ్ఞానం కలిగిన అనుభవజ్ఞులైన సభ్యులను కలిగి ఉంది. దేశంలో మరియు వెలుపల ఏపిమాస్‌ను ఒక ప్రత్యేకమైన రోల్ మోడల్‌గా మార్చడంలో బోర్డు కీలక పాత్ర పోషిస్తున్నది. అటువంటి ప్రముఖ బృందంతో నా 9 సంవత్సరాల అనుబంధాన్ని నేను ఎంతో విలువైనదిగా భావిస్తున్నాను. ఏపిమాస్ వృద్ధి వెనుక పెద్దగా తెలియని ఒకటి రెండు సంఘటనలను, ఆశ్చర్యకరమైన ఉదాహరణలను పంచుకోవాలనుకుంటున్నాను.

### భూస్వామి వివాదం ... కోర్టు కేసు ... సిబ్బంది అద్భుత ప్రదర్శన

కొంతకాలంపాటు ఏపిమాస్ మహేశ్వరంలోని అద్దె ప్రాంగణం నుండి పని చేసింది. ప్రాంగణ యజమానితో వివాదం కారణంగా, ఏపిమాస్ రాత్రికిరాత్రే ఖాళీ చేయవలసి వచ్చింది. చాలా సంవత్సరాలు కోర్టులో పెండింగ్‌లో ఉంది. న్యాయస్థానం వెలుపల చర్చలు జరపడంలో ఏపిమాస్ యాజమాన్యం చాతుర్యంతో, భూస్వామి ఏపిమాస్ ఆస్తుల విడుదలకు, సమస్య పరిష్కారానికి అంగీకరించారు. పాత ప్రాంగణం నుండి వస్తువులను స్వంత ప్రాంగణంలోకి చిన్న వస్తువును కూడా వదలకుండా లారీలలో భారీ వర్షంలో వస్తువులు చేరవేయడం జరిగింది. కళామణి గారు, ముగ్గురు, నలుగురు సిబ్బందితో కూడిన బృందం (కొన్ని స్పాట్ వివాదాలను పరిష్కరించడంలో నేను కూడా పాల్గొన్నాను) అసాధారణమైన రీతిలో అమితోత్సాహంతో రాత్రింబగళ్ళు అవిరామంగా పనిచేసి సామాన్లు తరలించడం గొప్ప విషయం.

### సొంత భవనం

మాజీ ప్రధాన కార్యదర్శి బోర్డు ఛైర్మన్ కావడంతో, ఏపిమాస్ తన సొంత భవనాన్ని నిర్మించటానికి ఒక కీలక ప్రదేశంలో భూమిని సులభంగా పొందింది. భూ వివాదాలను అధిగమించి ఏపిమాస్ సొంత భవనం నిర్మాణం కార్యరూపం దాల్చింది. తొలుత భవన నిర్మాణం ఆలస్యం కావడంతో సాధారణ ప్రాంగణాలతో ప్రారంభించింది. మళ్ళీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కార్యాలయ పనులతో పాటు, నిర్మాణాన్ని పర్యవేక్షించడానికి సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి స్వయంగా నిర్మాణ స్థలానికి వెడుతుండేవారు.

సంస్థకు అత్యంత విలువైన ఆస్తి, బ్యాలెన్స్ షీట్లో కనిపించేది కాదు. ఇది ఏపిమాస్ అంతర్గత బలం- ఒక గ్రీన్ బిల్డింగ్, ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో ఎత్తుగా నిలబడి - ఎన్జీఓలకు లైట్ హౌస్ లాగా నిలబడి ఉంది.

విలువలతో కూడిన నిర్వహణ, కీలకమైన శ్రమశక్తి, మహిళల సామాజిక గౌరవం, ఆర్థిక సాధికారత కోసం ఉత్తమ సేవలందించే ఈ ప్రముఖ సంస్థతో నా అనుబంధాన్ని గురించి నేను గర్వపడుతున్నాను. మరెన్నో ఎత్తైన శిఖరాలకు ఏపిమాస్ ఎదగాలని నేను కోరుకుంటున్నాను.

*- శ్రీ పి వి ఏ రామారావు, ఏపిమాస్ బోర్డు మాజీ సభ్యులు*

■

ఇతరులు చూడలేనిదానిని చూడగలగడమే దార్శనికత్వం , సాధించడమే సామర్థ్యం

# ఏపిమాస్ సిబ్బంది వార్షికోత్సవ అభినందనలు

తెలుగు రాష్ట్రాలలో సంఘాలతో సుస్థిరత దిశగా పారదర్శకతతో పని చేస్తున్న పెద్ద సంస్థ ఏపిమాస్ అని గర్వంగా చెప్పవచ్చు. ***–నాగలక్ష్మి, మార్పు, ఒంగోలు***

నాణ్యత కలిగిన సేవలను అందించడం ఏపిమాస్‌కి ఒక ప్రత్యేకత ఉంది. ***– గోపాల రాజు***

కమ్యూనిటీని సాధికారత దిశగా ముందుకు తీసుకెళ్లడంలో, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం ఏపిమాస్ ఘనత . ***– బీహార్ టీం***

ప్రణాళికలు కమ్యూనిటీ లెవెల్‌లో ఏర్పాటు చేయడమే కాక, వాటి అమలులో సిబ్బందికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంలో ఏపిమాస్‌కి సాటి లేదు. ***– అమరేంద్ర, పిఎం, చిత్తూరు***

టీంకి అవసరమైన సపోర్ట్ ఉంటుంది. ***– మధు***

కమ్యూనిటీ అవసరాలకు అనుగుణంమైన ప్రాజెక్ట్‌ని ఏపిమాస్ నిర్వహిస్తున్నందువలన అలాంటి కార్యక్రమాల్లో పని చేయడం ఎంతోతృప్తి. ***– రఘు –కదిరి***

సామర్థ్యాల పెంపుదలలో బాగా అనుభవం ఉన్న సంస్థ ఏపిమాస్. ***– బి. వెంకటేశ్వర్లు***

15 సంవత్సరాల నుండి పని చేసిన నా అనుభవంలో నేను తెలుసుకున్నది ఏపిమాస్ మంచి కమిట్మెంట్‌తో ప్రజలకు దగ్గరగా పని చేస్తుంది. క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తరువాతనే కార్యక్రమాల రూపకల్పన జరుగుతుంది. ***– నాగిరెడ్డి***

ఏ పని చేసిన క్వాలిటీకి ప్రాధాన్యతని ఇస్తూ పని చేయడం అనేది ఒక గొప్ప విషయం. ట్రైనింగ్స్ నిర్వహించిన, అసెస్మెంట్ చేసినా అందులో నాణ్యత ఉంటుంది. ***– వినాయకరెడ్డి***

కోవిడ్ –19 పునరావాస కార్యక్రమాలలో భాగంగా సీఈఓ గారు తీసుకున్న నిర్ణయాల వలన అనేకమందికి ఆసరాగా నిలిచాం. వివిధ ప్రభుత్వ శాఖలతో కూడా మంచి సంబంధాలు పెరిగాయి. ***– జగన్***

2016 లో ఏపిమాస్ లో చేరాను. రెండు మండలాల్లో 2400 సభ్యులతో, రెండు ఎఫ్‌పీసీల ఏర్పాటు, రైతుల అవసరాలను గుర్తించి వారితో కలసి పని చేయడం చాల సంతృప్తిగా ఉంది. ముఖ్యంగా సేంద్రీయ ఎరువుల ఉత్పత్తి, మార్కెటింగ్ గురించి జర్మనీలో నిర్వహించిన సెమినార్‌కి వెళ్లి రావడంతో నా పరిజ్ఞానం స్థాయిని పెంచుకున్నాను. కోవిడ్ –19 పునరావాస కార్యక్రమాల్లో సుమారు 2000 టన్నుల కూరగాయలను మార్కెటింగ్ చేయించడంలో నేను భాగస్వామిని అయినందుకు చాలా ఆనందంగా ఉంది.
**– వాసుదేవరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్, జిఐసి ప్రాజెక్ట్, మదనపల్లి**

మహిళలను సంఘటితపరచి, ఆర్థికంగా బలపడేందుకు కృషి చేస్తున్న సంస్థ ఏపిమాస్. 13 సంవత్సరాలనుండి ఏపిమాస్‌లో ఒక కుటుంబ సభ్యుడిగ ఉంటూ ఎన్నో శిక్షణలకు హాజరయ్యి మెళుకువలు నేర్చుకొని పని చేస్తున్నాను. నేను కూడా వ్యక్తిగతంగా మంచి స్థాయికి ఎదిగాను. ఏపిమాస్ సంస్థ అరబిందో ఫార్మా ఫౌండేషన్, ప్రవేశ ఇండస్ట్రీస్ సహకారంతో పెయ్యల పాలెం, శ్రీరామ పురం గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తయారు చేసే కృషిలో నేను భాగస్వామినైనందుకు సంతోషంగా వుంది.
***– భాస్కర్‌రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్, మోడల్ విలేజెస్, నెల్లూరు***

ఏపిమాస్ లక్షలాదిమంది సంఘం సభ్యులకు, రైతులకు వివిధస్థాయిల్లో అవసరానికి అనుగుణంగా సామర్థ్యాలను పెంచిందనడంలో అతిశయోక్తి లేదు. ఇందుకు కారణం అంకిత భావంతో పని చేసే సిబ్బంది, మంచి మార్గదర్శకులు ఉన్నారు కాబట్టి ఏపిమాస్ ఈరోజు మంచి స్థాయికి వెళ్ళింది. సంఘాలు, సమాఖ్యల ఏర్పాటు, స్వయం నియంత్రణ ఉద్యమంలో ఏపిమాస్ చాలా బాగా పని చేసి ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలిచింది. ఈ ప్రయాణం మరింత విజయ వంతంగా, ఫలప్రదంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. **– జె. మురళి జజూనా, కన్సల్టెంట్**

■

ఆరడుగుల మనిషి విలువ నాలుగంగుళాల నాలుకమీద ఆధారపడి వుంటుంది !

# 'ధీశాలి' మహిళా ఎఫ్ పి ఓ కు నాబార్డ్ అవార్డు !

– డి. హరిలాల్

ధీశాలి రైతు మహిళా ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ సేవలకు గుర్తింపుగా నాబార్డ్ (ఆర్.ఓ) వాళ్ళు "నాబార్డ్ 39 ఫౌండేషన్ డే" సందర్భంగా "ఉత్తమ ఎఫ్.పి.ఓ. అవార్డును" బహుకరించడం జరిగింది. ఈ అవార్డును నాబార్డ్ డి.డి.ఎం. సత్యనారాయణ గారు, జిల్లా గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, కెనరా బ్యాంకు మేనేజర్, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త – కంపా సాగర్ వారు గ్రామీణ మహిళా మండలి ప్రెసిడెంట్– డి.విజయలక్ష్మిగారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్.జి.ఓలు, ఎఫ్‌పిఓ మిత్రులు పాల్గొనడం జరిగింది.



ప్రపంచ ఆర్థిక వ్యవస్థను భిన్న విభిన్నం చేస్తూ దేశం నలుమూలల ఆక్రమిస్తూ సమాజానికి భయపెడు తున్నటు వంటి ప్రాణాంతకమైన కరోనా వైరస్ (కోవిడ్–19). రోజురోజుకి అతివేగంగా విస్తరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది. డిమాండ్‌కి సప్లై పెరగడంతో రైతు చెమటోడ్చి పండించిన పంటకు సరైన మద్దతు ధరలేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా కూరగాయలకు సంబంధించి రోజువారీ కూలీల పురుగు మందులు, రవాణా సౌకర్యాలు సరైన మద్దతు ధర అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు నష్టపోవడం జరుగుతుంది. తాము పండించిన పంటను అటు మార్కెట్‌కు తరలించకుండా ఇటు పంట నిలువ ఉంచకుండా సతమత మవుతున్నారు. కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీస్ అందుబాటులో లేనందున తమ పంటలను తక్కువ ధరకు అమ్మడం కానీ, మధ్యదళారులను అమ్మడంకానీ, పారవేయడం జరుగుతుంది. ఒకవేళ తనంతట తానే రవాణా సౌకర్యం కల్పించుకొని మార్కెట్‌కి తాను పండించిన పంటలను తీసుకు వెళ్లినా తగిన గిట్టుబాటు ధర లభించడం లేదు మరియు రవాణా ఖర్చులు కూడా ఎక్కువ అవుతున్నాయి. పంట ఉత్పత్తి నుండి వచ్చే ఆదాయానికి మించి పెట్టుబడి, రవాణా మరియు లేబర్ ఛార్జీ ఖర్చులు ఎక్కువగా ఉన్నందున రైతు పంటను తన పొలంలోనే వదులుకోవడం జరుగుతుంది. పాడి రైతు విషయానికి వస్తే పశువుల దాణా లభించడం లేదు. ఒకవేళ లభించిన రెట్టింపు ధరలకు అమ్ముతున్నారు. పాలు తోడటానికి వ్యాపారస్తులు రావడం లేదు మరియు తాను పాలు తోడి అమ్ముకుందా మన్నా అవకాశం లేదు. ఒకవేళ అమ్ముకుందామన్న తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. అమ్మిన తోడిన పాలు మొత్తం అమ్ముడు పోవడం లేదు. రైతుకి సరైన సదుపాయం లేక పాలని తోడిపార వేయడం జరుగు తుంది. పశువులకు సరైన మేత కూడా లభించడం లేదు. ఈ విధంగా రైతులు రోజురోజుకి అప్పులలో కూరుకుపోతున్నారు.

పైన చెప్పినటువంటి సమస్యలను అధిగమించడానికి ధీశాలి రైతు మహిళా ఉత్పత్తిదారులు, సంస్థ గ్రామీణ మహిళా మండలి ఆధ్వర్యంలో 15–మొబైల్ వ్యాన్ కోవిడ్– 19 పర్మిట్‌ను జిల్లా కలెక్టర్ అనిత రామచంద్రన్ మరియు నాబార్డ్ డి.జి.ఎం.సత్యనారాయణ, జిల్లా – ఉద్యానవనశాఖ సురేష్ గారి సహాయంతో రైతులకు అందజేయడం జరిగింది. ఈ కోవిడ్–19 పాస్ ద్వారా రైతులు తాము పండించిన కూరగాయల పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మార్కెట్ రవాణా సౌకర్యాలు కల్పించి, తమ కూరగాయలను అన్ని గ్రామాలలో డోర్ డెలివరీ, స్థానిక మార్కెట్లలో (మండలాలలో, జిల్లాలలో) మరియు హైదరాబాద్ మార్కెట్లకు సులభంగా అమ్ముకునే వీలు కల్పించనైనది. ధీశాలి యఫ్.పి.ఓ. వారు రైతుల నుండి 3.5 టన్నుల కూరగాయలను మార్కెట్ రేట్‌కు

కొని మహిళా అభివృద్ధి సంస్థ వారికి సరఫరా చెయ్యడం జరిగింది. అనగా 1,07,282/- విలువగల కూరగాయలు సరఫరా చెయ్యడం జరిగింది. మొత్తం 1012.50 టన్నుల కూరగాయలను సప్లయ్ చెయ్యడం జరిగింది. అనగా 35,24,170/-విలువగల కూరగాయ సరఫరా చెయ్యడం జరిగింది.

పాల ఉత్పత్తిని పెంచడం కోసం ధీశాలి రైతు మహిళా ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ పశువుల దాణా. మొత్తం 200 బ్యాగులను, అనగా 2,10,000/- రూపాయలకు కొనుగోలు చేసి, పశువులు ఉన్న రైతులకు సరసమైన గిట్టుబాటు ధరకు డోర్ టు డోర్ డెలివరీ చేసినారు. తద్వారా రైతులు ఎటువంటి ఇబ్బందికి గురి కాకుండా, రవాణా ఖర్చులను మినహాయించడం జరిగింది. ఈ దాణా సకాలంలో అందడమే కాకుండా పాల ఉత్పత్తిని కూడా పెంచి రైతులను లాభపరచడం జరిగినది. రైతుల అవసరాలకు అనుగుణంగా నాణ్యత గల 100 టార్పాలిన్ కవర్లను 1,84,900/- రూపాయలకు కోరమాండెల్ ఇంటర్నేషనల్ కంపెనీ లిమిటెడ్ వారినుండి కొనుగోలు చేసి, రైతులకు అదే రేటుకు అమ్మడం జరిగింది. తద్వారా 80 మంది రైతులు లాభపడినారు. ఈ టార్పాలిన్ కవర్లు పంటలకు రక్షణగా, రైతుకు ఆపద్బాంధువుగా ఉపయోగ పడుతున్నాయి.

కోవిడ్-19 నియంత్రణలో భాగంగా ధీశాలి రైతు మహిళా ఉత్పత్తిదారుల కంపెనీ గ్రామీణ మహిళా మండలి ఆధ్వర్యంలో, ఏపిమాస్ సహకారంతో వలస కార్మికులకు (ఇటుక తయారీ కార్మికులకు), పేద ప్రజలకు, ఒంటరి మహిళలకు (సింగల్ ఉమెన్స్), గ్రామ పారిశుధ్య కార్మికులకు ధీశాలి వాటాదారులకు మాస్కులు, శానిటైజర్స్, పశువుల దాణా, కూరగాయలు, నిత్యావసర వస్తువులను పంపిణీ జరిగింది.

| క్ర.సం. | వివరాలు | క్వాంటిటీ (క్వింటాల్స్) | మొత్తం రూపాయలు | లబ్ధి కుటుంబాల సంఖ్య | సహాయము |
|---|---|---|---|---|---|
| 1. | కూరగాయలు | 22.87 క్వింటాలు | 54,325/- | 850 | యంఏఎస్- మణికొండ |
| 2. | మాస్కులు | 1260 పిసిఎస్ | 22,500/- | 800 | యంఏఎస్- మణికొండ |
| 3. | శానిటైజర్ | 750 పిసిఎస్ | 7,500/- | 600 | యంఏఎస్- మణికొండ |
| 4. | బియ్యం | 5 క్వింటాలు | 15,815/- | 90 | యంఏఎస్- మణికొండ |
| 5. | పశువులదాణా | 15 క్వింటాలు | 30,000/- | 30 | యంఏఎస్- మణికొండ |
| 6. | గుడ్లు | 1080 పిసిఎస్ | 4860/- | 260 | యంఏఎస్- మణికొండ |
| 7. | రవాణా సౌకర్యం | -- | 15,000/- | 100 | యంఏఎస్- మణికొండ |
| 8. | విత్తనాలు | 14 క్వింటాలు | 45,000/- | 48 | యంఏఎస్- మణికొండ |
| | మొత్తం | 56.87 క్వింటాలు<br>3090 పిసిఎస్ | 1,95,000/- | 2,778 | |

లబ్ధిదారుల వర్గం: పైన తెలిపినటువంటి నిత్యావసర వస్తువులను ఇవ్వడం జరిగింది. ఒంటరి మహిళలు, గ్రామ మున్సిపల్ శ్రామికులు, ఆర్థికంగా వెనుకబడినవారు, వృద్ధులు ఇవ్వడం జరిగింది.


మాకు ఈ సేవలు చేయడానికి అవకాశం కల్పించినటువంటి మాస్-మణికొండ మరియు మాస్ సేవలకు గుర్తింపు అవార్డు బహుకరించినటువంటి నాబార్డ్ వారికి ప్రత్యేక ధన్యవాదములు. ■

పదిమందిని బాధపెట్టి పైకెదగడం గొప్పకాదు , పదుగురికి తోడ్పడుతూ ఎదగడమే గొప్ప

# నాయకులను తయారుచేసే వినాయకుడు !

– మదనపల్లి జి.ఐ.సి. టీమ్

**చి**త్తూరు జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించి అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోని వేల మంది గ్రామ మరియు పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులకు, ప్రతినిధులకు మరియు సిబ్బందికి శిక్షణ ఇచ్చి స్వయం సహాయక సంఘాల బలోపేతానికి తమ వంతు కృషి చేసిన శ్రీ నెల్లేపల్లి వినాయకరెడ్డి గారు ఈనాడు మనకు శిల్పి. దేశ, అంతర్జాతీయంగా వివిధ సంస్థలను సందర్శించి వాటి అనుభవాలను రంగరించి తెలుగు రాష్ట్రాలలోనే గాక ఇతర రాష్ట్రాల స్వయం సహాయక సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతమునకు కృషి చేస్తూ తనదైన శైలిలో పేద రైతులకు మరియు మహిళకు తోడ్పాటు అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. ఇంటర్ విద్యతో ఉద్యోగ ప్రయాణం ప్రారంభించి, వయసుతో సంబంధం లేకుండా ఒకవైపు ఉద్యోగం మరోవైపు చదువుతో నిత్య విద్యార్థిగా 44వ సంవత్సరములో ఎం.ఏ, 50 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత ఎం.బి.ఏ. మరియు ఎం.ఫిల్ పూర్తి చేసి చదువు ప్రాముఖ్యతను ఇతరులకు తెలియజేసి అందరికీ ఆదర్శం అయ్యారు.






ఏపిమాస్ రూపకర్త శ్రీ సి.ఎస్. రెడ్డి గారి పిలుపు మేరకు ఏప్రిల్, మే 2020 నెలలలో కోవిడ్19 జ్వాలలో సతమతమవుచున్న రైతుల నుండి టమాటలను సమిష్టిగా కొనుగోలు చేసి, ప్రాసెసింగ్ కంపెనీలకు పంపి, సకాలములో రైతులకు సొమ్ము చెల్లించి, ఆపదలో ఆదుకున్న మహానుభావులలో ఒకరుగా నిలుస్తున్న శ్రీ వినాయక రెడ్డి గారి జీవన విధానమును ప్రజాసంస్థలతో అనుబంధం వున్న ప్రతి ఒక్కరికి తెలియజేయవలనని మా ప్రయత్నం.

శ్రీ వినాయకరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా, కాణిపాకం ప్రక్కన వున్న ద్వారకాపురం గ్రామము నందలి నిరుపేద రైతు కుటుంబంలో జన్మించడం వలన చిన్నప్పటి నుండి గ్రామాల రైతులకు సేవ చేయాలన్న ఆశయంతో 20వ సంవత్సరములోనే వివేకానంద యువజన సంఘం ఏర్పరచి, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొని, గ్రామీణ సమస్యలను పరిష్కరించడంతో ఈ జీవన ప్రయాణం ప్రారంభమైనది.

**పని చేసిన సంస్థలు :**

● మొదటగా చిత్తూరు జిల్లాలోని తవనంపల్లె మండల కేంద్రంగా మూడు మండలాలలో పని చేసిన 'పోడా' సంస్థలో 1986 సంవత్సరంలో చేరి 11 సం.లు గ్రామీణ కార్యకర్తగా, సమన్వయ కర్తగా 36 మహిళా మరియు 36 యువజన సంఘాలను ఏర్పాటు మరియు వారికి పొదుపులు, నాయకత్వం, సమావేశాలు నిర్వహణ, ప్రభుత్వ పథకాల పై వివిధ రకాల శిక్షణలు ఇవ్వడం జరిగింది.

● చిత్తూరు జిల్లాలోని కరువు పీడిత పదమటి మండలములో చిన్న మరియు సన్నకారు రైతులకు తోడ్పాటు అందించుటకు నెదర్లాండ్స్

**(మిగతా 20 వ పేజీలో)**

నీవు ఎవరి మనసైనా నొప్పిస్తే వారి మన్నన కోరు, నిన్నెవరైనా నొప్పిస్తే వారిని మన్నించు

# స్ఫూర్తిగా నిలిచిన నలుగురు నాయకురాళ్ళు !

*జి. శ్రీనివాస్, డి. నాగలక్ష్మి*

ఏపిమాస్ 19 వ వార్షికోత్సవ సందర్భంగా నలుగురు నాయకురాళ్ళు ఏపిమాస్ తోడ్పాటుతో తాము ఎంతటి ప్రతిభా పాటవాలను, నైపుణ్యాలను సంతరించుకున్నది, నాయకత్వ బాధ్యతలను ఎంత చక్కగా నిర్వహించగలుగుతున్నది వివరించి మిగతా అభివృద్ధి రంగ సభ్యులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. వారు; మర్యాదరామన్న పట్నం ఎఫ్ పి ఓ ధరణి డైరెక్టర్, ఎం-టమాటో అధ్యక్షురాలు శ్రీమతి కృష్ణరాధ, కామారెడ్డి జిల్లా దోమకొండ మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సుజాత, తిరుపతి 'శ్రీ పద్మావతి అభ్యుదయ సంఘం' అధ్యక్షురాలు శ్రీమతి జయమ్మ, బీహార్ శరన్ జిల్లా దిగ్వారా బ్లాక్‌లోని రాంపూర్ అమి గ్రామంలోని 'జ్యోతి జీవిక మహిళా సంఘం కార్యదర్శి, నారీ శక్తి గ్రామ సంఘం లీడర్ శ్రీమతి బేబీ దేవి. వారి విజయగాథలను వారి మాటలలోనే తెలుసుకుందాం :

**సభ్యురాలిని సమాఖ్య అధ్యక్షురాలినయ్యాను : కృష్ణరాధ**



ఏపిమాస్ ద్వారా మా ఊరిలో ఒక సభ్యురాలిగా ఉన్న నేను ధరణి ఎఫ్‌పిఓలో కోశాధికారిగా ఎంపిక అయ్యాను. అందరం రైతు సంఘాలుగా ఏర్పడటం, మర్యాద రామన్న పట్నం ఎఫ్ పి ఓ డెరెక్టర్‌గా,ఎం-టమాటోకి ప్రెసిడెంట్‌గా వ్యవహరించే స్థాయికి వచ్చాను. ఎం-టమాటో డెరెక్టర్‌గా అయ్యాక అహ్మదాబాద్‌కి వెళ్లి సేవ సంస్థ గురించి మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశం నేను పొందాను. నేను ఈస్థాయికి ఎదగడానికి ఏపిమాస్ సహకారం, స్ఫూర్తి కారణం. ఈమధ్య కరోనా విపత్తు సమయంలో మా ఎం-టమాటో తరపున సన్‌స్ప్‌కు 2500 మెట్రిక్ టన్నుల టమాటోలను సప్లై చేసి రైతులకు అండగా నిలిచాము. ఇలాంటి స్ఫూర్తిని మాకిచ్చిన ఏపిమాస్ 19సంవత్సరాలు పూర్తిచేసుకుని 20వ సం.లో అడుగు పెడుతున్నందుకు మా మహిళా రైతుల తరపున శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాము. - కృష్ణరాధ, ధరణి ఎఫ్ పి ఓ డైరెక్టర్, ఎం-టమాటో అధ్యక్షురాలు.




**ఎన్నో రాష్ట్రాలకు శిక్షణలు ఇవ్వగలుగుతున్నాం; సుజాత**

**నా** పేరు అంకం సుజాత. కామారెడ్డి జిల్లా దోమకొండ మా గ్రామం. నేను 2017 సంవత్సరంలో వసుంధర మహిళా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా చేరాను. ఒక సంవత్సరం తరువాత మా సంఘంలో నేను లీడర్‌గా ఎంపికయ్యాను. మా గ్రామసంఘం అధ్యక్షురాలిగా, మా దోమకొండ మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలిగా కూడా పని చేశాను. నేను అప్పటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమాఖ్యలో జిల్లా సమాఖ్య కార్యదర్శిగా పని చేశాను. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో మా కామారెడ్డి క్లస్టర్‌లో ఏపిమాస్, సెర్ప్ సంస్థలు ఉమ్మడిగా జర్మనీలోని డి.జి.ఆర్.వి సహకారంతో ఏర్పాటు చేసిన పర్యవేక్షణ సమాఖ్యలో బోర్డు సభ్యురాలిగా పని చేయటం జరిగింది.



ఇలా సంఘాలలో సమాఖ్యలో సభ్యురాలిగా, లీడర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే మేము మా కామారెడ్డి క్లస్టర్‌లో ఏర్పాటు చేసుకున్న పర్యవేక్షణ సమాఖ్య ద్వారా స్వయం నియంత్రణ ఉద్యమం శిక్షణ పొంది సంఘాలకు ఆడిట్ చేశాను. రిసోర్స్ బుక్‌కీపర్‌గా శిక్షణ పొంది రిసోర్స్

(మిగతా 23 వ పేజీలో)

**ఆశాభావం అన్నిటినీ అనుకూలంగా మార్చే మంత్రదండం కాదు , దేనికైనా నిన్ను సిద్ధంచేసే మనోబలం !**

# నాయకులను తయారుచేసే వినాయకుడు



(18వ పేజీ తరువాయి)

దేశపు ఆర్థిక సహాయముతో అమలు జరిపిన గొట్టపు బావులను త్రవ్వించే పథకములో (ఏపి వెల్) 1997 నుండి, మూడు సంవత్సరాలు పని చేసి 144 సామూహిక బోరు బావులు త్రవ్వించి, నిరుపయోగంగా వున్న 700 ఎకరాల భూములను సాగులోనికి తేవడం మరియు సి ఐ జి లు ఏర్పాటు చేసి, వారికి సాగునీటి యాజమాన్యముపై శిక్షణలు ఇచ్చి పేదల పక్షపాతి అయ్యారు.

- చిత్తూరు జిల్లా వెలుగు ప్రాజెక్టులో 2000 సంవత్సరములో చేరి సముదాయ సమన్వయ కర్త స్థాయి నుండి అతి తక్కువ సమయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరు స్థాయికి ఎదిగి చిత్తూరు జిల్లాలో వెలుగు ప్రాజెక్టు అమలులో ఒక మూలస్తంభంగా నిలవడం మనకందరికి ఆదర్శ ప్రాయం.

**ఏపిమాస్ ప్రస్థానం:**

వెలుగు ప్రాజెక్టులో పని చేస్తున్నప్పుడు ఇస్తున్న శిక్షణలను ప్రత్యక్షంగా తిలకించిన ఏపిమాస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ సి.ఎస్. రెడ్డి గారి పిలుపు మేరకు ఏపిమాస్‌లో 2004 జనవరి నెల ప్రవేశించి, 17 సంవత్సరములుగా పని చేస్తున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ లోని నిజామాబాదు, అదిలాబాదు మరియు కరీంనగర్ జిల్లాలలో ప్రాంతీయ మేనేజరుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, చిత్తూరు మరియు కడప జిల్లాలకు ప్రాంతీయ మేనేజరుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అమలు జరుపుచున్న గ్రామీణ మరియు పట్టణ పేదరిక నిర్మూలనా పథకం అమలులో ఏపిమాస్ తరపున కీలక భూమిక పోషించడం జరిగింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లోని ఏపిమాస్ అమలు చేయుచున్న వివిధ రకాల పథకాలకు సంస్థాగత సంచాలకులుగా (డైరెక్టర్) కొనసాగుచున్నారు.

**పొందిన శిక్షణలు:**

- కెనడా దేశంలో కోడి అంతర్జాతీయ సంస్థలో నెల రోజుల పాటు పర్యటించి కమ్యూనిటీబేస్డ్ మైక్రో ఫైనాన్స్ (సి బి ఎం ఎఫ్) కార్యశాలకు హాజరు అయి అక్కడి ప్రజా సంస్థల ప్రగతిని తెలుసుకోవడం జరిగింది.
- జర్మనీ దేశములో జిఐజడ్ ద్వారా 10 రోజుల సహకార సంఘాలపై శిక్షణ పొంది అక్కడ సహకార సంస్థలు అమలు చేయుచున్న వివిధ రకాల కార్యక్రమాలను అధ్యయనం చేయడం జరిగింది.
- సహభాగ శిక్షణలో అంతర్గాతీయంగా పేరు పొందిన ప్రియా (ప్రియ), సెర్ప్, బెంగళూరు సంస్థలు నిర్వహించిన సహభాగ శిక్షణ పద్ధతులపై 60 రోజులు (30+30) శిక్షణ పొంది సహభాగ శిక్షణలో అపార నైపుణ్యాలు చేజిక్కించుకున్నారు.





- హైదరాబాదు రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభి వృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కార్యశాలకు హాజరు అయ్యారు.
- జర్మనీ దేశ సహకారముతో దేశంలో అమలు అవుతున్న హరిత వినూత్న కేంద్ర పథకము (జి.ఐ.సి.) లో భాగంగా దేశ రాజధాని కొత్త ఢిల్లీలోనూ మరియు బెంగలూరు నగరంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యశాలకు హాజరు అయ్యారు.

**ఇచ్చిన శిక్షణలు:**

- చిత్తూరు జిల్లాలో వెలుగు పథకములో మూడవ మరియు నాలుగవ బ్యాచ్‌లో నియమింపపడిన సిబ్బందికి మరియు ప్రాజెక్టు సంచాలకులు, సహాయసంచాలకులు, మండల అభివృద్ధి అధికారులు మొదలగు అధికారులకు వారం రోజులపాటు శిక్షణాలు ఇవ్వడం జరిగినది
- చిత్తూరు జిల్లాలో పట్టణ మరియు గ్రామీణ పేదరిక నిర్మూల పథకములలోని దాదాపు 1000 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణాలు ఇవ్వడం జరిగింది.
- అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బందికి ప్రజా సంస్థల ఏర్పాటు మరియు బలోపేతంపై వివిద రకాలశిక్షణలు ఏర్పాటు చేయడం.

**సాధించిన పలితాలు :**

- వెలుగు ప్రాజెక్టులో వున్నపుడు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇవ్వవలసిన వివిధ రకాల శిక్షణలకు కరదీపికలను రూపొందించడంలో (శ్వశక్తి, సమృద్ధి, సాధన, సంకల్ప) కీలకపాత్ర పోషించారు.
- పుస్తక నిర్వహణను మెరుగు పరుచుటకు ప్రత్యేకంగా జిల్లా మానిటరింగ్ గ్రూప్ (డి.ఏం.జి.) ఏర్పాటులోను మరియు స్టాండర్డు అకౌంటింగ్ ప్యాకేజీ పుస్తకాలను రూపొందించడములోను లోనూ కీలకు భూమిక పోషించడం జరిగింది.
- ఏపిమాస్ ద్వారా రూపొందించించిన రైతు సంఘం, గ్రామ రైతు సమాఖ్య, మండల రైతు సమాఖ్య శిక్షణా కరదీపికలను రూపొందిచడంలో సముచిత పాత్ర పోషించారు.
- శ్రీ కృష్ణమూర్తిగారి ప్రోత్సాహంతో మహిళా సాధికారత ఎడిటోరియల్ కమిటీలో సభ్యులుగా ఉండటమే కాకుండా 10 సంవత్సరములు నుండి క్షేత్రస్థాయి అనుభవాల ఆధారముగా ప్రతినెలా ఆర్టికల్స్ (సుమారు 100 పైగా) మహిళ సాధికారత ప్రేక్షకులకు అందించుచున్నారు.
- వివిధ రకాల ప్రభుత్వ శాఖలతో ప్రజా సంస్థలను అనుసంధానించి వారికి ప్రభుత్వ సేవలు అందించడంలో సముచిత భూమిక పోషించడం జరుగుచున్నది.
- అతి తక్కువ సమయంలో చిత్తూరు జిల్లాలలో 45 పంచాయతీ స్థాయి, 9 మండల స్థాయి మరియు 1 జిల్లా స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయించి వాటిలో కొన్నింటిని సహకార సంఘాల చట్టం 1995 మరియు మరికొన్ని కంపెనీల చట్టం ప్రకారం నమోదు చేయించి ప్రతి సంవత్సరం నిర్ణీతసమయంలో చట్టబద్ధ కార్య క్రమాలను పూర్తి చేయడంలో సిబ్బందికి తలలో నాలుక అయ్యారు.






- జాతీయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) ద్వారా చిత్తూరు, కడప జిల్లాలలో ఏర్పాటైన రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతం కొరకు ఏపిమాస్‌ను శిక్షణా సంస్థగా (ఆర్ ఎస్ ఎ) నియమించడం జరిగింది. దశల వారీగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధులకు మరియు సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం జరుగుచున్నది.
- జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్‌లో భాగంగా ఎన్ ఐ ఆర్ డి మరియు పి ఆర్ వారు జాతీయ స్థాయిలో 'ఎ' గ్రేడ్ రిసోర్స్‌పర్సన్‌గా ఎంపిక అయి, వారి శిక్షణ అందించడం జరుగుచున్నది
- మా ఏపిమాస్ రూపకర్త శ్రీ సి.ఎస్.రెడ్డి గారి పిలుపు మేరకు ఏప్రిల్, మే 2020 నెలలలో కోవిడ్ 19 జ్వాలలో ధరల్లేక ఇబ్బంది పడుచున్న రైతుల నుండి 2500 టన్నుల టమాటలను సమిష్టిగా కొనుగోలు చేసి, ప్రాసెసింగ్ కంపెనీలకు పంపి, సకాలములో రైతులకు సొమ్ము చెల్లించినందులకు రైతులకు కృతజ్ఞులు అయ్యారు.
- పీలేరు, రైతుసేవాకేంద్రము మరియు స్కూళ్ళ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం, రైతుల పంటలలో ఖర్చు తగ్గించి దిగుబడి మరియు ఆదాయము పెంచే కార్య క్రమాలలో చురుకుగా పాల్గొనుచున్నారు.

పైన తెలిపిన విషయాలను తమ తోడి సహచరులకు తెలియజేస్తూ తన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణాభివృద్ధి రంగంలో ఎప్పటికప్పుడు తనలోని నైపుణ్యాలను గుర్తించి తన ఎదుగుదలకు తోడ్పాటు అందించిన అప్పటి చిత్తూరు జిల్లా వెలుగు ప్రాజెక్టు సంచాలకులు మరియు ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఐ.టి. శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ గారికి, అప్పటి సెర్ప్ సంస్థాగత సంచాలకులు శ్రీమతి ఉషారాణి గారికి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఆచార్యులు శ్రీమతి ఉమా గారికి, ఎల్లవేళలా ఋణపడి వుంటానని తాను మనస్ఫూర్తిగా తెలిపారు.

ఎదుటి వ్యక్తిలోని మంచి లక్షణాలను గుర్తించి, వారిలోని నైపుణ్యాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుటకు, ఇంకనూ మెరుగుపరచుకోవలసిన అంశములపై సలహాలిస్తూ వారి ద్వారా మహిళా మరియు రైతు సంఘాలు సుస్థిరతకు నిరంతరము కృషి చేస్తున్న, అందరికీ మార్గదర్శి, ఏపిమాస్ డైనమిక్ సి.ఈ.ఓ శ్రీ సి.ఎస్.రెడ్డి గారికి వారి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. చివరిగా తన విధి నిర్వహణలో ఎల్లవేళలా తనకు సహకరించిన క్షేత్ర స్థాయి సిబ్బందికి, రైతు సంస్థల ప్రతినిధులకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానని చెప్పి తన పెద్ద మనసును చాటుకున్నారు. ■



**అధికారం, ధనం జీవన ఫలాలు ; కుటుంబం, మిత్రులు జీవన మూలాలు, మూలం లేని ఫలం మరణం!**

# స్ఫూర్తిగా నిలిచిన నలుగురు నాయకురాళ్ళు

(19వ పేజీ తరువాయి)

బుక్‌కీపర్‌గా పని చేశాను. సంఘాలపై, సమాఖ్యలపై శిక్షణ పొంది నాకుతన్న అనుభవంతో మేము నిర్వహించుకుంటున్న సంఘాల మాదిరిగా జిల్లాలోని మిగతా సంఘాలు నిర్వహించుకోవాలని నేను ఒక రిసోర్స్ పర్సన్‌గా పనిచేశాను.

నేను జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, పర్యవేక్షణ సమాఖ్య ద్వారా పదవీ విరమణ పొందిన తరువాత పర్యవేక్షణ సమాఖ్యకు అడ్వైజరీమెంబర్‌గా పని చేశాను. వివిధ జిల్లాల వారు, రాష్ట్రాల వారు మా పర్యవేక్షణ సమాఖ్యను సందర్శించి నప్పుడు వారికి పర్యవేక్షణ సమాఖ్య ఏర్పాటు, నిర్వహణ, సమాఖ్య ద్వారా అమలు చేస్తున్న స్వయంనియంత్రణ ఉద్యమం కార్యక్రమాల గురించి వివరించటం జరుగుతున్నది. మా క్లస్టర్‌లోని సంఘాలు ఏవిధంగా సుస్థిరత దిశగా పని చేస్తున్నాయో మిగతా మా రాష్ట్రంలోని మాలాంటి అక్క చెల్లెళ్ళు ఏర్పాటు చేసుకున్న సంఘాలు కూడా బాగుగా నిర్వహించుకోవాలని వారందరూ కూడా స్వయం నియంత్రణ ఉద్యమం కార్యక్రమాలు నిర్వహించుకోవాలని వారికి కావలసిన శిక్షణలిచ్చే విషయం లో నేను కూడా నావంతు సహకారాన్ని అందించాను.

ఇదేవిధంగా మేము మా సంఘాలను సమాఖ్యలను నిర్వహిస్తున్న సమయంలో నాకు ఏపిమాస్ వారి ఆధ్వర్యంలో మా క్లస్టర్, మా జిల్లా తరపున జర్మనీ వెళ్ళటానికి అవకాశం లభించింది. అప్పుడు నా సంతోషానికి అవధులు లేవు. ఎక్కడో మారుమూల ప్రాంతానికి చెందిన నాకు జర్మనీలాంటి దేశానికి వెళ్ళటానికి అవకాశం ఇవ్వటం వల్ల ఏపిమాస్ వారి గొప్పతనం. వారికి ఎన్నో ధన్యవాదాలు. మేము స్వయం నియంత్రణ ఉద్యమం కార్యక్రమాలు అమలు చేస్తున్నాము. కానీ ఈ స్వయం నియంత్రణ ఉద్యమం పుట్టుక అయిన జర్మనీ దేశానికి నేను వెళ్లబోతున్నాను అని ఎంతగానో సంతోషించాను. 2016 నవంబర్‌లో ఏపిమాస్ బృందంతో కలిసి జర్మని దేశానికి అవగాహన పర్యటనకు వెళ్ళాను. అక్కడ దాదాపు 150 సంవత్సరాలుగా వారు నిర్వహిస్తున్న సహకార సంస్థలను చూసి చాలా నేర్చుకున్నాను. అక్కడ కో ఆపరేటివ్ విధానం వాళ్ళు పాటిస్తున్న పద్ధతులు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. వారు కలిసికట్టుగా చేస్తున్న కార్యక్రమాలు, వారు చేస్తున్న ఆడిట్ విధానం, వారు నిర్వహిస్తున్న ట్రైనింగ్ సెంటర్, వారు ఏర్పాటు చేసుకున్న బ్యాంకు, సూపర్ మార్కెట్‌లు, అక్కడి పదతులు అన్నీ నాకు ఎంతగానో ఉత్సాహపరిచాయి.




జర్మనీ టూర్ నుండి తిరిగి వచ్చిన తరువాత జర్మనీలో మేము నేర్చుకున్న విషయాలను మా జిల్లాలో, మా పర్యవేక్షణ సమాఖ్యలో అందరికి వివరించాను. నా అదృష్టం కొలది మా మండలమైన దోమకొండ కోట యజమాని సహకారంతో నాతో పాటు ఇంకా కొంతమంది మహిళా సంఘాల సభ్యులం కలిసి 'శానిటరీ నాప్కిన్స్' తయారు చేసే ఒక యూనిట్ ప్రారంభించాము. శానిటరీ నాప్కిన్స్ తయారు చేయటం, అమ్మటం ద్వారా మేము ఒక యూనిట్‌గా ఒక జట్టుగా ఎంతగానో ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినాము.

ఈవిధంగా స్వయం నియంత్రణ ఉద్యమం అను నినాదంతో సంఘాలు మావే, సమాఖ్యలు మావే, పాలనా మాదే, నియంత్రణ మాదే అనుకుంటూ ఎంతగానో ఇలా మేము, మా సంఘాలు ఇంతగా అభివృద్ధి చెందటానికి ఎంతగానో సహకారం అందిస్తున్న ఏపిమాస్ వారికి, సెర్ప్, వారికి ప్రత్యేక ధన్యవాదాలు. – *సుజాత మండల సమాఖ్య ప్రెసిడెంట్, దోమకొండ, కామారెడ్డి జిల్లా*

**సామర్థ్యం విజయాన్ని అందిస్తుంది, చక్కని నడవడిక ఆ విజయానికి ఆయువు పెంచుతుంది**

### 'మార్పు' మాలో ఎంతో మార్పుతెచ్చింది : జయమ్మ

మేము 500 సంఘాలలో 6000 మంది సభ్యులం ఉన్నాము. 40 మంది సిబ్బంది సహాయంతో వారి ఆర్థిక



అభివృద్ధికొరకు కలసి పని చేస్తున్నాము, చిన్నపాటి ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, పౌష్ఠిక ఆహారం, గర్భవతులు, బాలింతలకు ప్రత్యేకించి ఎలాంటి ఆహారం తినాలి, ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది మాకు తెలియదు. కానీ ఏపిమాస్ వాళ్ళు వచ్చి మార్పు పథకం ద్వారా 20 క్లస్టర్స్‌లో పని చేశాక మేము నేర్చుకున్నాం, ఆహార విషయాల్లో చాలా మార్పు చేసుకున్నాం. ముఖ్యంగా పాత కాలంలో తినే రాగులు, జొన్నలు, బెల్లం, వేరుశెనగ గింజలు లాంటివి మళ్ళీ తింటూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా మా సంఘాలలో మార్పు వచ్చిందంటే అది ఏపిమాస్ చేపట్టిన శిక్షణలు, కార్యక్రమాల ఘనత అని చెప్పక తప్పదు.

*– జయమ్మ, 'శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం', అధ్యక్షురాలు తిరుపతి*

### ఏపిమాస్ నన్ను నాయకురాలిని చేసింది: బెబీ దేవి

**నా** పేరు బేబి దేవి. మాది బీహార్‌లోని శరన్ జిల్లా దిగ్వరా బ్లాక్ రాంపూర్ ఆమి పంచాయతి. నేను ఆ



గ్రామంలోని చిన్న సంఘం 'జ్యోతి జీవిక మహిళా సంఘం' కార్యదర్శిని. నారీశక్తి గ్రామ సంఘం లీడర్‌ని కూడా. మొదట్లో ఏపిమాస్, జీవికా వారు ఈ అండ్ వై ఫౌండేషన్ సహకారంతో మా గ్రామంలో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయటానికి తెలంగాణా రాష్ట్రంలోని సి.ఆర్.పి లను పంపారు. వారు మా గ్రామంలో ఇచ్చిన శిక్షణలో నేను పాల్గొన్నాను వారు బాగుపడిన విధానం నన్ను ఆకర్షించింది. నేను వెంటనే జ్యోతి జీవిక మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరాను. తదుపరి నన్ను మా సంఘం వారు కార్యదర్శిగా ఎన్నిక చేసుకున్నారు. అంతేకాకుండా నా పనితీరు చూసి మా గ్రామంలో ఏర్పాటు చేసిన నారీశక్తి గ్రామ సంఘంలో లీడర్‌గా నన్ను ఎన్నుకున్నారు.

వ్యక్తిగతంగా నేను సంఘంలో పొదుపులు చేసి అప్పులు తీసుకొని వాటి ద్వారా ఒక పౌల్ట్రీ ఫారం పెట్టుకొని నా కుటుంబం నెలకు దాదాపు 10,000/–రూపాయలు



సంపాదిస్తున్నాము. అదేవిధంగా మా గ్రామ సంఘంలో ఉన్న అన్ని సంఘాల సమావేశాలు సక్రమంగా నిర్వహించు కుంటున్నాము. అన్ని సంఘాలకు బ్యాంకు నుండి గ్రామ సంఘం నుండి రుణాలు ఇప్పించి అందరి ఆర్థిక అవసరాలు తీరుస్తున్నాము. అదేవిధంగా మా గ్రామ సంఘంలోని సభ్యులందరం సామజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నాము.

సంఘాలు ఏర్పాటు చేసుకుంటేనే సరిపోదు. సభ్యులందరికీ జీవనోపాధి కార్యక్రమాలు కూడా అందించాలి అని ఏపిమాస్ వారు మాకు జీవనోపాధి కార్యక్రమాలపై నిరంతరం శిక్షణలు ఇచ్చి ఎంతగానో ప్రోత్సహించి ప్రస్తుతం మేము పొందుతున్న ఆదాయానికి అదనంగా జీవనోపాధి కార్యక్రమాల ద్వారా ఆదాయం పొందేలా చేశారు. మాకు నిరంతరం శిక్షణలు ఇచ్చి సలహాలు ఇచ్చి మేము ముందుకు అడుగువేసి నడిపిస్తున్న జీవిక వారికీ, ఏపిమాస్ వారికి ,ఈ అండ్ వై ఫౌండేషన్‌కు ధన్యవాదాలు. *– బేబీ దేవి,బీహార్*

■

**నిజమైన ఆనందానికి చిరునామా నీ తోడ్పాటుతో సంతోషంగా జీవించేవారి కళ్లలో చిందే చిరునవ్వు**

# సుస్థిర వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు

– బి. శ్రీనివాస్

మహిళా అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో జై కిసాన్ రైతు ఉత్పతిదారుల సంఘ ఏర్పాటు చేయటం జరిగింది. దీనిలో భాగంగా సంఘ సభ్యులకు పొలంబడి కార్యక్రమాల ద్వారా సుస్థిర వ్యవసాయ పద్ధతులను రైతులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆసక్తి కనబరిచిన నస్తీపూర్ గ్రామానికి చెందిన చిగురి రాజుని ఆదర్శ రైతుగా గుర్తించి జై కిసాన్ రైతు ఉత్పత్తిదారుల సంఘం తరపున మరియు మహిళా అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో అతనికి



సుస్థిర వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ఏ విధంగా సంపాదించాలనే విధానంపై శిక్షణ ఇవ్వటం జరిగింది మరియు పంట మార్పిడి విధానం తగు సూచనలను, పంట యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇవ్వటం వెస్టి డీ కంపోస్ట్ తయారు చేయించటం అది డ్రిప్ ద్వారా పంపించటం తెలియచేయటం జరుగుతోంది. పంట మార్పిడి రబీ కాలంలో ఒక ఎకరంలో రకాల కూరగాయలను సాగు చేస్తున్నారు. అతనికి 2 ఎకరాల భూమి ఉంది. ఖరీఫ్ కాలంలో వరి పంట సాగుచేయటం అందులో సుస్థిర వ్యవసాయ పద్ధతులు పాటించటం క్రిమిసంహారక మందులను తక్కువగా వాడటం, పశువుల ఎరువు వాడటం, లింగాకర్షణ బుట్టలను పసుపుపచ్చ జిగురు అట్టలను అమర్చటం జరుగుతుంది. కుటుంబ సభ్యులతో కలసి వ్యవసాయం ప్రధమ వృత్తిగా భావించి లాభసాటి



వ్యవసాయం అని నేర్పిస్తున్నాడు.

| రకం | రోజు వారీపంట కిలోలు | కిలో రూ | మొత్తము రూ |
|---|---|---|---|
| బీర | 25 | 35 | 875 |
| వంగ | 35 | 35 | 1225 |
| బెండ | 30 | 3 | 1050 |
| ఆకు కూరలు | 5 | 30 | 150 |
| మొత్తము | | | 3300 |

**ఖర్చుల వివరాలు:**

| వివరాలు | పరిమాణం | రూ |
|---|---|---|
| దుక్కి | 1 | 1500 |
| విత్తనాలు | 3 | 12600 |
| ఫర్టిలిసేర్ | | 1000 |
| నాటు ఖర్చు | | 1500 |
| రోజు వారి కూలీలు | | 3600 |
| కలుపు | | 1500 |
| పశువుల ఎరువు | 4 టన్నులు | 6000 |
| మొత్తము | | 27700 |



ఆలోచనలు మారవచ్చు కాని సిద్ధాంతం కాదు , ఆకులు రాలవచ్చు కాని మూలం నశించకూడదు

# ఎనేబుల్ నెట్‌వర్క్ వెబ్ సమావేశం

– జి. శ్రీనివాస్

2020 జూలై 18 వ తేదీ నాడు ఎనేబుల్ నెట్‌వర్క్ సమావేశాన్ని జూమ్ ద్వారా (దృశ్యమాలిక) ద్వారా నిర్వహించనైనది. ఇట్టి ఎనేబుల్ నెట్‌వర్క్ మీటింగ్‌లో 30 సంస్థల నుండి 42 మంది పాల్గొన్నారు.



మొదటగా శ్రీ జి. శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్న వారినందరినీ జూమ్ లింక్‌కు కనెక్ట్ చేసి తదుపరి కార్యక్రమంగా ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.యస్.రెడ్డి గారు స్వాగాతోపన్యాసం చేస్తూ పాల్గొన్న వారి అందరితో పరిచయం చేయించారు. మరియు కోవిడ్–19 సమయంలో ఇట్టి ఎనేబుల్ నెట్ వర్క్ సమావేశము నిర్వహించటం యొక్క ఉద్దేశాన్ని వివరించారు.

తదుపరిగా శ్రీమతి రామలక్ష్మి గారు డిసెంబర్ మాసంలో నిర్వహించిన ఎనేబుల్ నెట్‌వర్క్ సమావేశ విషయాలను వివరించారు. ఇప్పటివరకు ఎనేబుల్ నెట్ వర్క్ ద్వారా జరిగిన కార్యక్రమాలు తెల్పినారు.

- ఇప్పటి వరకు 24 సంస్థలు సభ్యత్వం తీసుకున్నాయి
- ఎనేబుల్ నెట్ వర్క్ వెబ్‌సైట్‌లో ఎనేబుల్ వెబ్ పేజీని డ్రాఫ్ట్ చేయటం జరిగింది. రాబోవు రోజులలో దీన్ని ఫైనల్ చేయాల్సి ఉంది
- డిజిఆర్‌వి 2020 సంవత్సరానికి ఎనేబుల్‌కు మద్దతు ఇవ్వడానికి అంగీకరించింది
- వార్షిక ప్రణాళిక తయారు చేయబడింది, ఇది ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా సవరించాలి.

తదుపరి సమావేశంలో పాల్గొన్న వారు స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలు మరియు రైతు సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఈ కోవిడ్ సమయంలో వారి వారి అనుభవాలను పంచుకొన్నారు. అవి :

- కోవిడ్–సంక్షోభ సమయంలో స్వయం సహాయక మహిళలు ముందుకు వచ్చి కోవిడ్ –19 యోధులుగా వ్యవహరించారు. వారు నిరుపేదలను గుర్తించడంలో చురుకైన పాత్ర పోషించారు మరియు పరిశుభ్రత వస్తు సామగ్రి, రేషన్ మరియు ఇతర ప్రభుత్వ సహాయాల పంపిణీకి మద్దతు ఇచ్చారు
- ఎఫ్.పి.ఓ వాటాదారుల వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను సులభతరం చేయడానికి ఎఫ్.పి.ఓ లను ప్రాసెసర్‌లకు అనుసంధానించడం
- సభ్యులకు సామగ్రిని సరఫరా చేయడానికి సి.యస్.ఆర్ నిధులను సమీకరించడం
- స్వయం సహాయక సంఘం మహిళలు కోవిడ్ –19

సంక్షోభ పరిస్థితిని ఫేస్ మాస్క్ల తయారీ మరియు అమ్మకం ద్వారా అవకాశంగా మార్చారు

- ప్రాథమిక యఫ్.పి.ఓ స్థాయితో పోలిస్తే సమాఖ్య స్థాయిలో తీసుకున్న కార్యకలాపాలు మెరుగ్గా నిర్వహించబడ్డాయి


క్షేత్ర స్థాయిలో మహమ్మారి సమయంలో స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలు మరియు ఎఫ్‌పిఓలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు మరియు సవాళ్లను మీటింగ్ లో పాల్గొన్నవారు పంచుకున్నారు అవి:

- వ్యవసాయ పెట్టుబడులు, ఇన్పుట్లు
- ఆర్థిక ఇన్క్లూసింగ్ యొక్క స్కేలింగ్
- అగ్రి మార్కెటింగ్ మరియు రవాణా. ఉత్పత్తి
- వ్యవసాయ కూలీలు
- వలసదారులతో వ్యవహరించే వ్యూహం
- వ్యవసాయేతర కార్యకలాపాల పునరుద్ధరణ
- సరఫరా గొలుసుపై ప్రభావం

**సలహాలు సూచనలు**

- డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్వయం సహాయక సంఘాలు, స్వయం సహాయక సంఘాల సమాఖ్య మరియు ఎఫ్‌పిఓ సభ్యులతో పాటు రైతుల క్రాస్ లెర్నింగ్ మరియు సామర్థ్యం పెంపును ప్రోత్సహించాలి.
- ఎఫ్‌పిఓలు తమ ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించడంలో సహాయపడాలి.
- స్వయం సహాయక సంఘం, స్వయం సహాయక సంఘం సమాఖ్య మరియు ఎఫ్‌పిఓలకు ఆరోగ్య సలహా సేవలను అందించాలి మరియు ఆధునిక కమ్యూనికేషన్ మార్గాలను ఏర్పాటు చేయటం
- మార్కెటింగ్ కమిటీల సమాఖ్య ఏర్పాటు
- స్వయం సహాయక సంఘాలు, స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు మరియు ఎఫ్‌పిఓలు యొక్క నైపుణ్యం మరియు పునర్నిర్మాణంపై పని చేయగల మార్గాలను చూడాలి.
- వర్చువల్ సమావేశాలు ఎఫ్‌పిఓ, ఎస్‌హెచ్‌జి సమాఖ్య స్థాయిలో నిర్వహించబడాలి
- మహిళా రైతులను సంస్థలలో రావటానికి ప్రోత్సహించాలి.
- స్వయం సహాయక సంఘాలు మరియు ఎఫ్‌పిఓలకు ఆర్థిక చేకూర్పు
- వలసదారుల జీవనోపాధి కార్యకలాపాలు
- ఎఫ్‌పిఓలను మార్కెట్ లింకేజికి, లైసెన్సులను పొందడం మరియు నిధుల సేకరణలోఅనుసంధానించటంలో వారికి మద్దతు ఇవ్వటం
- స్వయం సహాయక సంఘాల క్రియాశీలక పాత్రతో యంజిఎన్ఆర్ఇజిఎ వాడకం
- స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు మరియు ఎఫ్‌పిఓల మధ్య అనుసంధానం
- ఎఫెక్ట్ ప్రభావాన్ని మరియు సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వంతో నిరంతరం నిమగ్నమవ్వడం చాలా ముఖ్యం.
- కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌పిఓ పథకం విలువ గొలుసు కార్యకలాపాలు, ద్వితీయ ప్రాసెసింగ్ మొదలైనవాటిని నిర్వహించడానికి ఎఫ్‌పిఓ సమాఖ్యలను సమర్ధించే మార్గదర్శకులను గుర్తించడం, ఎఫ్‌పిఓ ప్రోత్సహించే ఏజెన్సీలకు ఇది మంచి అవకాశం.
- ప్రాథమిక ఎఫ్‌పిఓ స్థాయిలో ప్రాథమిక ప్రాసెసింగ్, సమాఖ్య స్థాయిలో ద్వితీయ ప్రాసెసింగ్ చేయటం.

పైన తెలిపిన విధంగా సభ్యులందరూ వారి వారి అనుభవాలను పంచుకున్నారు. తదుపరిగా జర్మనీ దేశంలోని డి.జి.ఆర్.వి ప్రాజెక్ట్ కుంది శ్రీ కోర్బినియన్ గారు కోవిడ్–సంక్షోభ సమయంలో డి.జి.ఆర్.వి మరియు ఏపిమాస్ ఏవిధంగా కార్యక్రమాలు చేపట్టినారో తనదైన శైలిలో వివరిచారు. ఇట్టి ఎనేబుల్ నెట్‌వర్క్‌కు డి.జి.ఆర్.వి సహకారం గురించి కూడా తెల్పినారు.



తదుపరిగా ఏపిమాస్ నుండి శ్రీ మధుమూర్తి గారు ఎఫ్‌పిఓలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు మరియు సవాళ్లను గురించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎఫ్‌పిఓ మార్గదర్శకాలపై తెల్పినారు.

అందరి అనుభవాలను, సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని శ్రీ సి.యస్ రెడ్డి గారు అందరిని ఉద్దేశించి రాబోవు రోజులలో ఎనేబుల్ నెట్ వర్క్ చేయాల్సిన కార్యక్రమాలపై ఒక ప్రణాళిక తెల్పినారు అవి:

- అనుభవాలను పంచుకోవటానికి మరియు నేర్చుకోవడం కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించండి. సంస్థలలో చట్టపరమైన కార్యక్రమాలు, స్వయం నియంత్రణ కార్యక్రమాలు మొదలగునవి నెలకు ఒకసారి థిమాటిక్ ఫోకస్ ఈవెంట్ జరగాలి. మరియు ప్రభుత్వ పథకాలు మొదలైనవి కూడా.
- 600 మోడల్ క్లస్టర్ సమాఖ్యల ఏర్పాటు.
- 10,000 మంది ఎఫ్‌పిఓలను ప్రోత్సహించడానికి మరియు వాటి పని యొక్క సంబంధిత రంగాలను ప్రోత్సహించడానికి భారత పథకానికి మద్దతు ఇచ్చే అవకాశాలపై ఎనేబుల్ సభ్యులు పనిచేయాలి.
- గ్రామీణ మరియు పట్టణ స్వయం సహాయక సంఘాల మధ్య మంచి సంబందాలను ఏర్పాటు చేయాలి. జీవనోపాధిని ప్రోత్సహించడంలో మరియు విలువ గొలుసు మరియు విలువ ఆధారిత కార్యకలాపాలను చేపట్టడంలో స్వయం సహాయక సంఘాలు మరియు ఎఫ్‌పిఓ లు పని చేయాలి
- ప్రాంతీయ, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో విధాన అడ్వకసి చేపట్టాలి
- ఎనేబుల్ నెట్‌వర్క్‌లో భాగస్వామి సంస్థల సామర్థ్యం పెంపు మరియు విధి విధానాల తయారీ
- స్వయం నియంత్రణ సంస్థలుగా అభివృద్ధి చేయటం
- 10,000 ఎఫ్.పి.ఓలను ప్రోత్సహించడంలో క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్‌గా పని చేయడానికి సంస్థల యొక్క పాత్ర కోసం రూపకల్పన మరియు వ్యూహరచన చేయటం
- ఎనేబుల్ నెట్‌వర్క్‌లో ఉన్న సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, స్వయం సహాయక సంఘాలు మరియు ఎఫ్‌పిఓల డేటాబేసును నిర్వహించడం
- క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్ కార్యాచరణ మార్గదర్శకాలపై ఎనేబుల్ సభ్యుల సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు రాబోయే కొద్ది నెలల్లో కార్యకలాపాలను చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళికను తయారు చేయటం
- వచ్చే వారం నాటికి ఎనేబుల్ సభ్యులతో పంచుకోవలసిన ఎఫ్‌పిఓ మార్గదర్శకాలపై అభిప్రాయాల సేకరణ చేపట్టడం.

పైన పేర్కొన్న విధంగా ఒక చక్కని ప్రణాళిక తయారు చేసి, సమావేశానికి సమయమిచ్చి హాజరైన ప్రతి ఒక్కరికి ఏపిమాస్, ఎనేబుల్‌నెట్ వర్క్ తరపున ధన్యవాదములు తెలిపి సమావేశాన్ని ముగించటం జరిగింది.

■

**వివేకం వంద ఏళ్ళుగా చేసిన కృషిని అవివేకం ఒక్క క్షణంలో భస్మంచేస్తుంది**

# కొండకోనల్లో లక్ష విత్తన బంతుల నిక్షిప్తం !

– లిఖితా శ్రీరాం

**చి**త్తూరు జిల్లా రైతులు వారు పెంచుకునే గొర్రెలకు, మేకలకు వేసవికాలంలో పశుగ్రాసం దొరకక, వాటి మేత కోసం వేరే ప్రాంతాలకు వలస వెడుతుంటారు. ఈ సమస్యను అధిగమించి పశువుల మేతను పెంచడం, హరిత వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా ఏపిమాస్ సంస్థ 'పాడి పంటలు' ప్రాజెక్టులో భాగంగా చిత్తూరు జిల్లాలోని కురబలకోట, వాయల్పాడు మండలాలలో సామూహిక భూములలో, తిప్పలపైన, కొండలపైన హరిత శోభ తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 2020 జులై 1 వ తేదీన లక్ష 'విత్తన బంతులను' (సీడ్ బాల్స్‌ను) వేయడం మొదలుపెట్టి 2020 జులై 4 నాటికి లక్ష బంతులను వేయడం పూర్తిచేసింది.







ఈ విత్తన బంతుల ప్రధాన ఉద్దేశ్యం పాడి పశువులకు నాణ్యమైన మేతను అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు, వర్షాలు కురిసేందుకు జిల్లా రైతు సమాఖ్యలోని అన్ని సంఘాలు ఈ బంతులను ఉచితంగా తయారు చేసే ప్రక్రియలో భాగస్వామ్యమయ్యాయి.

ఈ బంతులను వివిధ రకాలయిన విత్తనాలతో తయారు చేసి ఆయా ప్రాంతాలలో వేశారు. విత్తనాలన్నీ పెద్ద వృక్షాలుగా ఎదిగి పచ్చదనాన్ని ఇవ్వడంతోపాటు పశువులకు మంచి మేతను అందిస్తాయి. ఈ లక్ష విత్తన బంతులను కేవలం ఐదు రోజుల్లో రైతు సంఘాల సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థుల సహకారంతో ప్రాజెక్ట్ బృందం వారు తయారు చేశారు. కోవిడ్ –19 విపత్కర పరిస్థితుల్లో సైతం ఏపిమాస్ బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతంగా నిర్వహించడం విశేషం.

ఈ విత్తనాలను ఆటవీశాఖ, కృషి విజ్ఞాన కేంద్రం తో పాటు కొంతమంది రైతులనుండి సేకరించి బంతుల తయారీలో ఉపయోగించారు.

విత్తన బంతుల ద్వారా అటవీ సంపద పెరుగుతుంది. మొక్కలను భూమిపై నాటడం కంటె విత్తన బంతులను గుట్టలలో, కొండలలో వేయడం ద్వారా మొలిచిన మొక్కలలో 80 శాతం ప్రకృతి సిద్ధంగా సంరక్షించబడి వృక్షాలుగా మారుతాయి. వర్షాలు కురిసిన తరువాత ఈ విత్తనాలు మొలిచి, మొక్కలు బలమైన వృక్షాలుగా మారుతాయి. విత్తన బంతుల తయారీలో ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా కేవలం ఆవుపేడ, మూత్రంతోపాటు ఎర్రమట్టిని ముద్దలుగా తయారు చేసి మధ్యలో విత్తనాలు పెట్టడం జరుగుతుంది.

**తయారుచేసే పద్ధతి**

ఎర్ర మట్టిని తెచ్చి దానిలోని మట్టి గడ్డలను పగలగొట్టి, మెత్తగా చేసి, అందులో పశువుల ఎరువు కలిపి, జీవామృతాన్ని నీటితో కలిపి, విత్తనాలు పెట్టి మట్టి ముద్దలను తయారు చేస్తారు. కానుగ, చింత, అవిస, తంగేడు, నల్లతుమ్మ, వేప,

**మార్పును తిరస్కరించేవాడు వినాశనం కోరుకునేవాడే ; అభివృద్ధి కోరుకోనిది ఒక్క శ్మశానం మాత్రమే !**





సీతాఫలం, గుల్మోహర్, మోదుగ విత్తనాలను ఈ మట్టి ముద్దలలో వేసి బంతులను రూపొందిస్తారు. వీటిని వర్షాలు పడడానికి వారం రోజుల ముందు కొండలపై వెదజల్లుతారు. వర్షం కురిసినప్పుడు మట్టి కరిగిపోయి అందులోంచి విత్తనాలు మొలకెత్తుతాయి. ఏపిమాస్ సిబ్బంది , కొంతమంది రైతులు ఈ బంతులను వెదజల్లారు.

**ఖర్చు తక్కువ - అధిక ప్రయోజనం**

విత్తన బంతుల తయారీకి ఖర్చు తక్కువే. వీటి తయారీ బాధ్యతను రైతు సంఘాలు తీసుకున్నాయి. రెండు రైతు సంఘాలకు చెందిన మహిళా రైతులు, బోర్డు సభ్యులు విత్తన బంతుల తయారీ చేపట్టారు. జిల్లాలోని రెండు మండలాలకు గాను ఒక్కో మండలానికి యాభై వేల సీడ్ బాల్స్ తయారు చేసి వాటిని కొండ ప్రాంతాలలో వెదజల్లారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల ఆధారంగా కొన్ని విత్తనాలు మొలకెత్తాయి.

ప్రభుత్వ మహిళా కళాశాల లెక్చరర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఉమా అమరేశ్వరి గారు, మొక్కల పెంపకం ప్రాముఖ్యతను అందరికి తెలియజేశారు. సామాజిక కార్యకర్త అయిన బోదీశావలి గారు విత్తన బంతుల తయారీ విధానాన్ని తెలిపి తన వంతు సహకారాన్ని అందించారు. ■

# మహిళా సంఘ సభ్యులతో మాస్కుల తయారీ

– భాస్కర్ ఆర్ వై వి ఎస్ వి

**క**రోనా వైరస్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరోనా వైరస్‌కు చికిత్స కంటే నివారణేత ముఖ్యం అన్న ఉద్దేశ్యంతో జలుబు, దగ్గు, తుమ్ములు వస్తే తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. ఇంటి నుంచి బయటికి వస్తే తప్పనిసరిగా మాస్క్ ధరించాలి అని నిబందన చేపట్టినది. ఈ క్రమంలో ప్రతీ ఒక్కరికి మాస్కులు డి ఆర్ డి ఎ సభ్యుల ద్వారా తయారు చేయుటకు, నిర్ణయించినది. ఈ సమయంలో డి ఆర్ అనుసంధానం అయి పెయ్యలపాలెం, అరబిందో, ప్రవేశ ఇండస్ట్రీస్ సహకారంతో







ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా మహిళా సంఘ పంపిణీ చేయుటకు డి ఎ వారితో శ్రీరామపురం గ్రామాల్లో ఏపిమాస్ ద్వారా కుట్టు శిక్షణ పొందిన మహిళా సంఘ సభ్యులతో మాస్కులు కుట్టించి సప్లై చేయుట అయినది. ఈ కరోనా లాక్ డౌన్ సమయంలో ఉపాధి అవకాశాలు లేని సమయంలో మహిళా సంఘ సభ్యులతో మాస్కులు కుట్టించి సప్లై చేయుట ద్వారా వీరు 1500 రూపాయల నుంచి 2000/- రూపాయలు ఆదాయం పొందుట కాకుండా నాణ్యమైన మాస్కులు గ్రామాల్లో అందించుట చేయుట అయినది. ■

చిత్తశుద్ధిలో ఎక్కువ తక్కువలు వుండవు, వుండడమో లేకుండడమో అది ఎప్పుడూ పరిపూర్ణం

# రెండు పాఠశాలలకు సకల సదుపాయాలు !

## అరబిందో, ఏపిమాస్ భాగస్వామ్యంలో ఏర్పాటు

**చి**త్తూరు జిల్లా, పీలేరు మండలంలో ఎంపికచేసిన ప్రభుత్వ పాఠశాలలను అన్ని సదుపాయాలతో అభివృద్ధిచేసే కార్యక్రమాలను అరబిందో ఫార్మా ఆర్థిక సహకారంతో ఏపిమాస్ చేపట్టింది. ఇప్పటికి రెండు మూడు విడతలుగా సదుపాయాలను సమకూరుస్తున్నది. పీలేరు మండలంలోని గూడరేవుపల్లి జడ్.పి హైస్కూల్‌కు మొదటి విడతగా





రూ. 10 లక్షలు విలువ చేసే ఒక రూము, బోరు, దానికి మోటారు పైపులు, 40 డెస్కులు, అన్నిరూములకు కరెంటు సదుపాయం, పిల్లలకు తాగు నీటి సౌకర్యం కలుగజేశారు. విద్యార్థులకు 460 నోట్ పుస్తకాలను అందజేశారు.

రెండవ విడతలో దాదాపు రూ. 15 లక్షలు విలువ చేసే రెండు రూములు, 4 ఆట స్థలాలు ( కోకో, వాలీ బాల్, త్రో బాల్, 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ,లాంగ్ జంప్,హై జంప్ వగైరాలు) బాత్ రూములకు నీటి అవసరాన్ని తీర్చడంకోసం 1000 లీటర్లు నీటి ట్యాంకును సమకూర్చారు. ఈ సౌకర్యాల ఫలితంగా 2017-18 సంవత్సరంలో కేవలం 42 మంది విద్యార్థులుంటే, ప్రస్తుతం ఈ పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారు.

**జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, పీలేరు**

ఈ పాఠశాలలో ఒక పెద్ద గుట్టను చదును చేసి విద్యార్థులు ఆడుకొనడానికి విశాలమైన ఆటస్థలాన్ని (కోకో, టెన్ని కాయిట్, వాలీబాల్, 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, హై జంప్ వగైరాలను ఆడుకోవడానికి అనువుగా) అరబిందో ఫార్మా పౌండేషన్ సమకూర్చింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందించారు. ఈ ఆట స్థలం పాఠశాలకు ఒక అందాన్ని తెచ్చిపెట్టింది. విద్యార్థినులకు శుద్ధి చేయబడిన త్రాగునీరు ప్రతి రోజూ అందిస్తున్నారు. తరగతి గదుల యందు విద్యార్థులు సౌకర్యంగా కూర్చోవడానికి బెంచీలు సమకూర్చడం జరిగింది. తరగతి గదులలో వర్షపు నీటి లీకేజీని అరికట్టి, మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేయించారు. పాఠశాలలోని అన్ని గదులకు పెయింటింగ్ చేయించారు. తరగతి గదులకు విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కల్పించారు. తరగతి గదుల గోడల పైన శాస్త్రవేత్తలు, నోబెల్ బహుమతి గ్రహీతల చిత్రపటాలను విద్యార్థులకు గుర్తుండిపోయేలా గీయించారు. వానలు, ఎండల నుంచి విద్యార్థులను సంరక్షిస్తూ వేదికను పునరుద్ధరించారు. అరబిందో ఫార్మా పౌండేషన్, ఏపిమాస్ చెపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాల వలన ఈ పాఠశాలలోకూడా విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. ప్రస్తుతం 295మంది విద్యార్థినులు ఈ పాఠశాలలో చదువుకుంటున్నారు. తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకొస్తున్నారు.

తమ పాఠశాలలకు ఇన్ని సదుపాయాలు కల్పించి, విద్యార్థుల హాజరు పెరిగేలా తోడ్పడుతున్న అరబిందో ఫార్మా, ఏపిమాస్ సంస్థలకు గూడరేవుపల్లి పాఠశాల

# చిత్తూరు జిల్లా రైతుకు ట్రాక్టర్ పంపిన నటుడు సోనూసూద్ !



చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన పేద రైతు నాగేశ్వరరావు కుటుంబానికి ప్రముఖ నటుడు సోనూసూద్ ట్రాక్టర్‌ను పంపించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నాగేశ్వరరావు చిత్తూరు జిల్లా మదనపల్లెలో టీ హొటల్ నిర్వహించే వాడు. అయితే లాక్‌డౌన్ కారణంగా ఆయన కుటుంబానికి ఉపాధి పోయింది. దీంతో నాగేశ్వరావు కుటుంబంతో సహా తన స్వంత గ్రామానికి వెళ్లాడు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు వ్యవసాయం చేయాలని అనుకున్నాడు. దున్నేందుకు ఎద్దులు లేక సతమతమవుతుంటే.. ఆయన కన్నబిడ్డలే కాడి పట్టుకు నడిచారు. వాళ్లిద్దరూ కాడి లాగుతుంటే... వెనక నుంచి రైతు, ఆయన భార్య విత్తనాలు వేసుకుంటూ వస్తున్నారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వీడియో సోనూసూద్ కంటపడింది. రైతు నాగేశ్వరావు ఆయన భార్య, కూతుళ్లు పడుతున్న కష్టానికి చలించి పోయారు. వారి కష్టాన్ని చూడలేకపోయారు. " రేపు మీకు రెండు ఎద్దులు ఉంటాయి. కాదు ఈ కుటుంబానికి ఓ ట్రాక్టర్ ఉండాలి. సాయంత్రానికల్లా మీకు ఓ ట్రాక్టర్ పంపిస్తాను. ఇకపై ఆ ఆడపిల్లలు ఇద్దరు చక్కగా చదువు కోవచ్చు" అని ట్వీట్ చేశాడు. మధ్యాహ్నం ట్వీట్ చేశాడో లేదో సాయంత్రానికి ట్రాక్టర్ చిత్తూరు జిల్లాలోని ఆ రైతు





ఇంటి ముంగిటకు వచ్చేసిందంటే సోనూ సూద్ మాటల మనిషి కాదు చేతల మనిషి అని అర్థమవుతోంది. ఎక్కడో ముంబయిలో ఉండి కూడా చిత్తూరు జిల్లాలో మారుమూల ఉన్న ఓ రైతు కుటుంబం బాధను గుర్తించి వారికి ఓ కొత్త ట్రాక్టర్ ఇవ్వడం మామూలు విషయం కాదు. సోనూ సూద్ గొప్పతనమేమిటో ట్రాక్టర్ అందుకున్న రైతు కుటుంబ సభ్యుల కళ్లల్లో వెల్లివిరిసిన కృతజ్ఞతా భావమే వారి ముఖాలపై విరబూసిన సంతోషమే చెబుతుంది. ■





ప్రధానోపాధ్యాయురాలు కె ఎస్ ఫౌజియా బేగం గారు, పీలేరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి ఎన్ జయమ్మ గారు, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియ జేశారు. అరబిందో సంస్థ ఆర్థిక సహాయం అందిస్తే, అన్ని నిర్మాణాలు, సదుపాయాలు సక్రమంగా సమకూరేలా చేసిన ఏపిమాస్ జాయింట్ డైరెక్టర్ శ్రీ కుమారస్వామికి, ఇంజనీర్ శ్రీ ఏ. నరసింహారెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ■

స్వప్నానికి సంకల్పానికి ఒకటే తేడా . . . నిదురపడితే వచ్చేది స్వప్నం, నిదురపట్టనివ్వనిది సంకల్పం

# బడుగు మహిళలకు అండగా ఎస్‌పిఎంఏఎస్

– డాక్టర్ ఎం. నాగిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్

శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం (ఎస్‌పిఎంఏఎస్) తిరుపతి పట్టణంలో 1989లో ఏర్పాటై బడుగు మహిళల కుటుంబాల వికాసానికి తోడ్పడుతూ, 20 క్లస్టర్స్‌లో 533 సంఘాలతో, మహిళల సొంత యాజమాన్యంలో, స్వయం నియంత్రణలో పనిచేస్తున్నది. ముఖ్యంగా సామాజిక బ్యాంకింగ్ కార్యక్రమం, మూలనిధి, బ్యాంక్ లింకేజి, పరస్పర సహాయనిధి, బీమా సేవలు, వృద్ధాశ్రమం నిర్వహణ, విద్యా కార్యక్రమాలు, దీపారాధన, అన్నదానం, తోడూనీడా లాంటి అభివృద్ధి కార్యక్రమాలను స్వీయ పర్యవేక్షణలో, సొంత భవనాలలో నిర్వహిస్తున్నది.



పట్టణాలలో మురికివాడల స్వయం సహాయ సంఘాలు వేదికగా గర్భిణులు, పాలిచ్చే తల్లులలో లైంగిక పరమైన అడ్డంకులను తొలగించి, ఆహార వైవిధ్యాన్ని, ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడంపై బిఎంజిఎఫ్ ఆర్థిక సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాలలో ఏపిమాస్ మూడు సంవత్సరాల కాల వ్యవధి కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలంగాణా నుండి హైదరాబాద్ (జి హెచ్ ఎం సి) లోని మలక్‌పేట, ఆంధ్ర ప్రదేశ్‌లో ఒంగోలు, తిరుపతి పట్టణాలలో ఈ కార్యక్రమాలను ఏపిమాస్ చేపట్టింది. తిరుపతిలో 30 సంవత్సరాలుగా మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తున్న 'శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం'తో కలిసి ఏపిమాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ ప్రాజెక్ట్ నిర్వహణలో ఏపిమాస్ భాగస్వామ్యంలో సహకార ప్రణాళిక మరియు అమలులో భాగంగా ప్రాజెక్ట్ ప్రారంభంలో పారమాటివ్ స్టడీ ద్వారా పోషణ, ఆరోగ్య పరిస్థితులను అంచనా వేసే కార్యక్రమాలతో మొదలుపెట్టి సంప్రదింపుల కమీటీలలో సభ్యత్వం పొంది, ప్రాజెక్ట్‌కు అవసరమైన సలహాలను ఇవ్వడం, ప్రాజెక్ట్ అమలు చేయడానికి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడంలోను, అవసరమైన నైపుణ్యం ఉన్న సిబ్బందిని ఏపిమాస్‌కి సూచించడం, క్షేత్ర స్థాయిలో పోషణ కార్యక్రమాలకు సంఘ సభ్యులను భాగస్వాములను చేయడం మొదలైన సహాయ సహకారాలను అందించింది.

బిసిసి కార్యక్రమాలు, ప్రాజెక్ట్ సమావేశాలు జరుగుటకు వారి క్లస్టర్ ఆఫీసులు వినియోగించుకొనుటకు, చేంజ్ ఏజెంట్స్‌గా ముందుకు వచ్చి గర్భిణీ మరియు పాలిచ్చే తల్లుల కుటుంబాల్లో ఆహార, ఆచార వ్యవహారాల్లో వారి ప్రవర్తనలో మార్పు తీసుకొచ్చారు,

కిచెన్ గార్డెన్స్‌ను ప్రతి ఇంటి దగ్గర పెంచి ఆకుకూరలను గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు పంచారు. ప్రతి ఇంటి నుండి బియ్యాన్ని సేకరించి (గుప్పెడు బియ్యము) పేద కుటుంబాల గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు ఇచ్చారు. ఆహార వైవిధ్యత కాంపెయిన్ నందు వివిధ రకాల ఆహార పదర్థాలను వండి వాటి యందు ఉన్న పోషకాలను వివరించి నిత్యమూ వాటిని ఇండ్లయందు వండుకొనేలా చేసారు. సమావేశాలు మరియు కాంపెయిన్ లకు సంఘ సభ్యులు హాజరుకు మరియు సలహాలు సూచనలు ఇవ్వడానికి మార్పు ప్రాజెక్ట్‌కు సహాయపడ్డారు.

**ఏపిమాస్ భాగస్వామ్యంతో నిర్దిష్ట విజయాలు**

- ఆరోగ్య కార్యకర్తలు మరియు సంఘ సభ్యుల భాగస్వామ్యంలో గృహ సందర్శనలు మరియు బిసిసిలు జరిగాయి.

లేనిదాని గురించి కుంగిపోకుండా వున్నదానితో సంతృప్తిగా, ప్రశాంతంగా జీవించడమే ఆనందం

➪ సంఘాలు మరియు సమాఖ్యల సమవేశాలనందు పోషణ మరియు ఆరోగ్యంపై చర్చ ఉండేలా చూస్తున్నారు.

➪ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్ర సేవలు మరియు ఐసిడిఎస్ సేవలు అందించు సిబ్బందిని సమావేశాలకు ఆహ్వానించి వారి సేవలు అర్హులైన వారికి అందునట్లు చేస్తున్నారు.

➪ గర్భిణీ మరియు బాలింతలు ఆహార మరియు ఆచార వ్యవహారాలపై అపోహలు, అనుమానాలు మరియు అడ్డంకులు తొలిగిపోయాయి.

➪ గర్భిణీ మరియు బాలింతలు వైవిధ్యమైన ఆహారము తీసుకొనుటపై అవగాహన కలిగి ఉన్నారు.

➪ గర్భిణీ మరియు బాలింతలు రోజులో కనీసం 8 గంటలు నిద్రపోవుచున్నారు.

➪ గర్భిణీ మరియు బాలింతలు ప్రాజెక్ట్ అమలు అయిన ప్రాంతాల్లో తమ ఆరోగ్యానికి సంబందించిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.

➪ గర్బవతి అయిన రోజు నుండి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి తెలుసుకొన్నారు





➪ గర్భిణీ మరియు బాలింతలు ఏమి తినాలో స్వయంగా ఎంచుకుంటున్నారు.

➪ పోషణ గురించి అవగాహన పెరగడం, లింగ పరమైన అడ్డంకులు తగ్గడం మరియు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల అంగన్వాడీ సేవల్ని మరింత మెరుగ్గా ఉపయోగించుకోవడం జరిగింది.

➪ గర్భిణీ మరియు బాలింతలు అంగన్వాడీల నుంచి అనుబంధ పోషకాహారాన్ని మన్నికైనదని తెలుసుకొని ఉపయోగించుకుంటారు.

ఏపిమాస్ మరియు శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం భాగస్వామ్యం ద్వారా సాధించిన ఫలితాలను నిలబెట్టుకోవడం కోసం ఈ పోషణ కార్యక్రమములో ముఖ్య భూమిక పోషించిన ఆరోగ్య కార్యకర్తలను ఎస్‌పిఎంఎస్ బోర్డ్ నందు తీర్మానము చేసి వారి సేవలను సమాఖ్యల నందు కొనసాగించటానికి చర్యలు తీసుకొంటున్నారు. అదేవిధంగా ప్రతి సంఘ మరియు సమాఖ్యల సమావేశాల నందు పోషణ మరియు ఆరోగ్యంపై ఎజెండా వుండే విధంగా చర్యలు తీసుకొంటున్నారు. సహ భాగస్వామ్యులతో సమన్వయం కలిగివుండి వారిని సమాఖ్యల సమావేశాలకు ఆహ్వానించి వారి సేవలను మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటునందించేలా చర్యలు చేపడుచున్నారు. ■

# ఏపిమాస్ ఎఫ్ పి ఓ లు / ఎఫ్ పి సి ల పాలకవర్గాల సమావేశ దృశ్యాలు



ఎం ఎం పల్లి ......



పామిడి ....



పరిగి



గోనెగండ్ల



వాల్మీకిపురం



ధరణి- కామారెడ్డి



రోళ్ల



మారుతి ఎఫ్ పి ఓ



బొల్లవరం



మందలపల్లి



తొనసానపల్లి



ఎమ్మిగనూర్

MAHILA SADHIKARATHA
Publication Date: 01-08-2020; *Posting Date:05-08-2020*

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2018-20



ఏపిమాస్ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానకార్యాలయంలో సిబ్బందికి ప్రశంసాపత్రాల ప్రదానం



మదనపల్లెలో ఏపిమాస్ వార్షికోత్సవం ... బహుమతి ప్రదాన దృశ్యాలు





అనంతపురంలో ఏపిమాస్ వార్షికోత్సవ దృశ్యాలు



ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి బృందం క్షేత్ర పర్యటన దృశ్యాలు:కురబలకోట, గుంతకల్లు, మిడ్తూరు

బట్వాడా కాకపోతే దయచేసి
ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089